

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మూడో పతకం

మెన్స్ 3 పొజిషన్ షూటింగ్‌లో స్వప్నిల్‌కు కాంస్యం

- వివరాలు 19 లో..

## ఎస్సీ వర్గీకరణకు తొలగిన అడ్డంకులు

**రాష్ట్రాలకు ఆ అధికారం ఉంటుందన్న సుప్రీంకోర్టు**

- విస్తృత ధర్మాసనం సంచలన తీర్పు
- 6-1 మెజారిటీతో తీర్పు వెలువరించిన వైనం
- రాష్ట్రాలు తగిన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని స్పష్టీకరణ
- ఫలించిన మాదిగల మూడు దశాబ్దాల పోరాటం



2 లో



ఆ రోజు చంద్రబాబు

**తెచ్చిన చట్టం వల్లే..**

ఈ రోజు న్యాయం గెలిచిందన్న మంద కృష్ణమాదిగ



సామాజిక న్యాయం

**టీడీపీ సిద్ధాంతం**

సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామన్న చంద్రబాబు



వర్గీకరణ హామీకి

**కట్టుబడి ఉన్నాం**

సుప్రీం తీర్పుపై మంత్రి లోకేష్ హర్షం

## బాబు బాట! సుప్రీం మాట!!

- రెండు దశాబ్దాల క్రితమే ఎస్సీ వర్గీకరణ అమలు
- 2000 నుంచి 2004 వరకూ అమలు చేసిన తెదేపా
- సామాజిక న్యాయానికి ఆదినుంచీ పెద్దపీట...
- తాజాగా సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు
- ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారాలు..
- పండగ చేసుకుంటున్న దళిత సంఘాలు, వర్గాలు

3 లో



### పొలిటికల్ పెన్‌కౌంటర్



గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై బురదచల్లడమే పనిగా పెట్టుకోవద్దని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సుద్దులు చెప్తున్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేయడం తగదంటూ కూటమి ప్రభుత్వానికి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించడమే!

*అధికారం అడ్డుపెట్టి*
*పొలిట్రిక్స్ తగవట.!*
*ఐదేళ్లుగా సాగినదీ...*
*గడికోటకు పట్టదట!!*

*ఓడినాక ఫ్యానుగాళ్లు*
*చెబుతున్నరు సుద్దులు..!*
*తత్వమేది బోధపడక*
*దాటుతుండె హద్దులు!*

*చంద్రబాబు వేగానికి*
*రేగుతోంది దుమారం....!*
*బురదదాడి చేయగలద*
*వైసీపీ ఎల్లకాలం!!*

*కుదురులేక తిరుగుతుండు*
*ఫ్యానుపార్టి నియంత!*
*ప్రగతిపైన దృష్టిపెట్టె..*
*చంద్రబాబు సమయమంత!!*

-మహాదేవ

## కరువు లేని సీమ నా సంకల్పం

సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

- సామాజిక న్యాయం కూటమి ప్రభుత్వ సిద్ధాంతం
- రైతాంగం మీద మమకారం ఉన్న ప్రభుత్వం మనది
- పేదరికం లేని సమాజం నా లక్ష్యం
- ఏపీని అన్నింటా అగ్రగామిగా నిలుపుతా
- సంపద పెంచి, సంక్షేమం అందిస్తాం
- దివ్యక్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి
- సున్నిపెంట నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖీ..



- వివరాలు 4 లో..

## రాళ్ల సీమను రతనాల సీమగా చేస్తా

- అనంతపురంను అగ్రభాగాన నిలబెడతా
- మళ్లీ బిందు సేద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం
- రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్లు నిర్మిస్తాం
- మడకశిరలో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం
- ఆదాయాన్ని పెంచుతాం... పేదలకు పంచుతాం
- గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసింది
- దొంగలను నమ్మి మోసపోవద్దు.. జాగ్రత్తగా ఉండాలి
- వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం
- ఎవరూ నష్టపోకుండా అందరికీ సామాజిక న్యాయం
- మడకశిర పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

5 లో

### అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- గుండుమలలో స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

- వివరాలు 7 లో..

శ్రీశైల మల్లన్న సేవలో సీఎం చంద్రబాబు

### కృష్ణమ్మకు జలహారతి

- వివరాలు 8 లో..

### రెండో నెలలోనూ సజావుగా పింఛన్ల పంపిణీ

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- వివరాలు 9 లో..

### మమ్మల్ని మన్నించండి కామ్రేడ్

- సీపీఎం నేతల గృహనిర్బంధంపై మంత్రి లోకేష్ క్షమాపణలు
- కొందరు పోలీసుల తీరు ఇంకా మారలేదని విమర్శ

- వివరాలు 9 లో..

### అవ్వాతాతల చిరునవ్వులే మా ప్రభుత్వానికి దీవెనలు: లోకేష్

- వివరాలు 9 లో..

### గనుల వెంకటరెడ్డి సస్పెన్షన్, ఏసీబీ విచారణ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- వివరాలు 9 లో..

# ఎస్సీ వర్గీకరణకు తొలగిన అడ్డంకులు



## రాష్ట్రాలకు ఆ అధికారం ఉంటుందన్న సుప్రీంకోర్టు

- విస్తృత ధర్మాసనం సంచలన తీర్పు
- 6-1 మెజారిటీతో తీర్పు వెలువరించిన వైనం
- రాష్ట్రాలు తగిన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని స్పష్టీకరణ
- ఫలించిన మాదిగల మూడు దశాబ్దాల పోరాటం

ఢిల్లీ: మూడు దశాబ్దాల మాదిగల పోరాటం ఫలించింది. ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ.. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందంటూ తీర్పు వెలువరించింది. ఒక కులంలో వర్గీకరణను రాజ్యాంగం అనుమతిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్సీ వర్గీకరణపై 2004లో ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం పక్కనపెట్టింది. ఈ తీర్పుతో జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దక్కనుంది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 6-1 మెజారిటీతో సీజే జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది.

"వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ/ ఎస్టీ వర్గాల వారు పైకి రాలేకపోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు వేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే ఈవీ చిన్నయ్య వర్సెస్ ఏపీ ప్రభుత్వం కేసులో 2004 నాటి తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం" అని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం. స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.

### కేసు వివాదం..

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా హైకోర్టు తమ ఉత్తర్వుల్లో ప్రస్తావించింది.

దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజే నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ/ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది..

విస్తృత ధర్మాసనంలో చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ బీఆర్ గవాయి, విక్రమ్ నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిథల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మ ఉన్నారు. ఉప వర్గీకరణకు అనుకూలంగా ఉన్నట్లు కోర్టుకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ కన్ను అగర్వాల్ వాదించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున సీనియర్ అడ్వకేట్ కేకే వేణుగోపాల్ వర్గీకరణకు అనుకూలంగా వాదించారు. ఏపీ సర్కారు తరపున డాక్టర్ ఎస్ మురళీధర్, తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా హాజరయ్యారు.

## ఆ రోజు చంద్రబాబు తెచ్చిన చట్టం వల్లే..

### ఈ రోజు న్యాయం గెలిచిందన్న మంద కృష్ణమాదిగ

ఢిల్లీ: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ సమంజసమని, అలా చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని దేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భావోద్వేగంతో స్పందించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ ఉప వర్గీకరణ వెనుక



ఏపీ సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతోందని, అలుపెరగని పోరాటం చేసిందని ఆయన ఉద్వేగానికి గురయ్యారు. 2004 లోనే ధర్మం ఏనాటికైనా గెలుస్తుందని తాను చెప్పానని, ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో అది నిజమైందని మందకృష్ణ చెప్పారు. తమ జాతికి న్యాయం జరగడం కోసం దశాబ్దాల తరబడి ఎమ్మార్పీఎస్ పోరాటం చేసి విజయం సాధించిందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ విజయం వెనుక భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఎంతోమంది ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకుల చొరవ, మద్దతు, కృషి ఉన్నాయని మందకృష్ణ మాదిగ కొనియాడారు. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణకు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఆనాడు ఆయన తీసుకొచ్చిన చట్టం వల్ల వేలాదిమందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ రోజు న్యాయం బతికిందంటే ఆ రోజు చంద్రబాబు తీసుకొచ్చిన చట్టం వల్లేనన్నారు. కాకతాళీయంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీల వర్గీకరణ విషయంలో చంద్రబాబు తమకు ఎల్లప్పుడూ మద్దతుగానే ఉన్నారని మందకృష్ణ మాదిగ గుర్తు చేసుకున్నారు. మొదట వర్గీకరణ చేసిన సమయంలో చంద్రబాబు సీఎం అని..అయన స్థానంలో వేరొకరుంటే వర్గీకరణ జరిగేది కాదని గుర్తు చేసుకుంటూ చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం

### ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామన్న చంద్రబాబు



శ్రీశైలం (చైతన్యరథం): సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం టీడీపీ సిద్ధాంతం అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. శ్రీశైలం వద్ద సున్నిపెంటలో గురువారం సాగునీటి వినియోగదారులతో ముఖాముఖి సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయమని, దీన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. గతంలోనే వర్గీకరణ చేస్తూ ఏ, బీ, సీ, డీ కేటగిరీలు తీసుకువచ్చానని వెల్లడించారు. సామాజిక న్యాయం, జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం జరగాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని, పార్టీ సిద్ధాంతం కూడా అదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను తాను ఆనాడే ప్రతిపాదించానని వెల్లడించారు. అందుకే 1996-97లో రామచందరరాజు కమిషన్ వేసి, ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత... ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా తానే విభజించానని చంద్రబాబు వెల్లడించారు. ఆ తర్వాత కాలంలో వర్గీకరణ అంశం అనేక కోర్టుల్లో విచారణకు వచ్చిందని,చివరికి సుప్రీంకోర్టులో నేడు ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వర్గీకరణ సబబేనని ధృవీకరించిందని చంద్రబాబు వివరించారు. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులోనూ సామాజిక న్యాయం చేశామని చెప్పారు. అత్యంత నిరుపేదలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు వర్గీకరణ ఉపయోగపడుతుందన్నారు. దళితులు ఐక్యంగా ఉండి...అభివృద్ధి సాధించాలి. ఆర్థికంగా, సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## వర్గీకరణ హామీకి కట్టుబడిఉన్నాం

### సుప్రీం తీర్పుపై మంత్రి లోకేష్ హర్షం

అమరావతి: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉంటుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర విద్య, ఐటీ



శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. 30 ఏళ్ల కిందటే చంద్రబాబు సామాజిక న్యాయాన్ని అమలు చేశారని లోకేష్ వెల్లడించారు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్న చంద్రబాబు వర్గీకరణ అమలు చేయడం వల్ల అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన వర్గీకరణ హామీకి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అన్ని సామాజిక వర్గాల ఆర్థిక, రాజకీయ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అజెండా అని ఉద్ఘాటించారు.

## సామాజిక న్యాయమే టీడీపీ ధ్యేయం

### సుప్రీం కోర్టు తీర్పుపై మంత్రి అనగాని హర్షం

అమరావతి: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.



సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సమపాళ్లలో అందాలన్నదే టీడీపీ ధ్యేయమని అన్నారు. 30 ఏళ్ల క్రితమే చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణ అమలు కారణంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎన్నికల హామీగా పెట్టామని, అందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల్లో ఉన్న అన్ని కులాలకు న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తం చేశారు.



# బాబు బాట! సుప్రీం మాట!!

- రెండు దశాబ్దాల క్రితమే ఎస్సీ వర్గీకరణ అమలు
- 2000 నుంచి 2004 వరకూ అమలు చేసిన తెదేపా
- సామాజిక న్యాయానికి ఆదినుంచీ పెద్దపీట...
- తాజాగా సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు
- ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారాలు..
- పండగ చేసుకుంటున్న దళిత సంఘాలు, వర్గాలు

అమరావతి (చైతన్య రథం): సామాజిక న్యాయానికి పెద్దపీట వేసేది టీడీపీయేనని -సర్వోన్నత న్యాయస్థానం విస్తృత ధర్మాసనం తీర్పుతో మరోసారి రుజువైంది. కల్లిబొల్లి కబుర్లు, అబద్ధాలతో పబ్బంగడుపుకునే రాజకీయ పార్టీలకు అతీతంగా.. తాను నమ్మిన సామాజిక ధర్మాన్ని మనసా వాచా కర్మణా తెలుగుదేశం పార్టీ అనుసరిస్తుందనడానికి సుప్రీంకోర్టు తీర్పు నిలువెత్తు కొలమానం. ఉమ్మడి ఆంధ్ర ముఖ్యమంత్రిగా 2000 నుంచి 2004 వరకు వర్గీకరణను అమలు చేసింది చంద్రబాబే అన్నది నిర్వివాదాంశం. ఆనాడు చంద్రబాబు అమలు చేసిన వర్గీకరణ విధానంలోని సహేతుకతకు అద్దంపట్టేలా -ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పే వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో -సామాజిక న్యాయం కోరుకుంటూ మూడు దశాబ్దులపాటు మాదిగలు చేసిన త్యాగాల పోరాటాలకు ఫలితం దక్కింది. 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు. హక్కుల కోసం పోరాటాలు. తమ కల సాక్షాత్కరిస్తుందనుకున్న సమయంలో న్యాయస్థానంలో అడ్డంకులు. అక్కడినుంచి మరో 20 ఏళ్ల నిరీక్షణ. ఎట్టకేలకు -ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన సంచలన తీర్పు. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ.. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందంటూ వెలువరించిన తీర్పు. విజనరీ చంద్రబాబు ముందుచూపునకు పరాకాష్ట ఎస్సీ వర్గీకరణపై 2004లో ఈవీ చిన్నయ్య జడ్జిమెంట్‌ను సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం పక్కనపెట్టింది. సుప్రీం తీర్పుతో జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దక్కనుంది.

## సుదీర్ఘ పోరాటం..

ఎస్సీ రిజర్వేషన్ల అమలులో మాదిగలకు నష్టం జరుగుతోందంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో మాదిగలంతా పోరుబాట పట్టారు. 1994లో మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితిని స్థాపించి.. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఈదుమూడి నుంచి వర్గీకరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. సుదీర్ఘ ఉద్యమం తర్వాత మందకృష్ణ మాదిగ పోరాటానికి టీడీపీ అధినేత, అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రలో జనాభాపరంగా మాలలకన్నా మాదిగల సంఖ్య ఎక్కువైనప్పటికీ, విద్యా, ఉద్యోగావకాశాల్లో చాలా తక్కువస్థాయిలో ఉన్నారని 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ తేల్చింది. కమిషన్ నివేదిక ప్రాతిపదికన -ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని 1997లో చంద్రబాబు హామీ ఇచ్చారు. అప్పట్లో చంద్రబాబు నిర్ణయాన్ని మాల మహానాడు వ్యతిరేకించింది. ఎస్సీల్లో మాల సామాజివర్గం టీడీపీ నిర్ణయంపై నిరసనలు చేపట్టింది. అయితే, స్వాతంత్ర్య ఫలాలు జనాభా ప్రాతిపదికన అందరికీ సమానంగా లభించి పేదరికం నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో 1997లో ఎస్సీ వర్గీకరణకు పూనుకున్నారు. ఇచ్చిన మాట మేరకు చంద్రబాబు 2000లో రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ ఆమోదంతో ఎస్సీ రిజర్వేషన్లలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణను అమల్లోకి తెచ్చారు. వెనుకబాటుతనం, జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా కులాలకు రిజర్వేషన్ కోటా నిర్దేశించాలన్నది అప్పటి సీఎం చంద్రబాబు యోచన. 2000లో హైకోర్టు కొట్టేస్తే మరోసారి వర్గీకరణను తీసుకొచ్చి 2004 వరకు ఎస్సీ వర్గీకరణను అమలు చేశారు చంద్రబాబు. ఆ నాలుగేళ్లలోనే మాదిగలకు, ఉప కులాలకు 22 వేల ఉద్యోగాలు లభించాయి. ఇది కొనసాగివుంటే సామాజిక సమన్యాయం సిద్ధించి ఉండేది. ఎస్సీల్లో మాల సామాజిక వర్గం వర్గీకరణపై హైకోర్టును ఆశ్రయించడంతో, వర్గీకరణ రద్దయ్యింది. అనంతరం కేసు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో.. -వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుకే ఉందని 2004 నవంబర్ 5న ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉషా మెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేసింది కేంద్రం. 2008లో కేంద్రానికి నివేదిక ఇచ్చిన ఉషా మెహ్రా కమిషన్ -సంచలన విషయాలనే పేర్కోవడం గమనార్హం. ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగ ఉప కులాలకు సముచిత స్థానం లభించలేదని.. వర్గీకరణ అమలైన 2000-04 మధ్య కాలంలో సామాజిక న్యాయ ఫలితాలు అందుకున్నారని స్పష్టం చేసింది. దీంతో -ఎస్సీ వర్గీకరణపై పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని 2012 అక్టోబర్ 10న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలుగుదేశం పార్టీ లేఖ రాసింది. ఎస్సీ వర్గీకరణ త్వరగా పరిష్కరించాలని పలుమార్లు టీడీపీ ఎస్సీ నేతల డిమాండ్ చేస్తూ రావడం తెలిసిందే. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హైదరాబాద్ ఎన్నికల ప్రచార సభలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తాము అనుకూలమేనని ప్రధామంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయం తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. వైసీపీ జమానాలో -కులాల మధ్య చిచ్చుపెట్టి జగన్ చలికాచుకోవడం తెలిసిందే. వైసీపీ.. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప ఏనాడూ వర్గీకరణపై ఒక్క మాటా మాట్లాడలేదు. తాజాగా -ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు చారిత్రక తీర్పునే ఇచ్చింది. 'వ్యవస్థాగత వివక్షల కారణంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలు పైకి రాలేకపోతున్నారు. రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం. అణగారిన వర్గాలకు న్యాయం చేసుకునేందుకు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని 7గురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పునివ్వడం గమనార్హం.

## ఆంధ్రపదేశ్ శాసనసభలో తీర్మానాలు

జస్టిస్ రామచంద్రరాజు సిఫారసుల మేరకు వర్గీకరణ చేస్తూ 1998 ఏప్రిల్ 22న శాసన సభ తీర్మానం చేసింది. 2000 ఏపిల్ 4న ఎస్సీ కులాల రిజర్వేషన్ బిల్లు -2000ను ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పార్లమెంటు స్థాయిలో తగు చర్యలు తీసుకోవాలని 2004 డిసెంబర్ 10న శాసనసభలో తీర్మానం చేశారు.

## రిటైర్డ్ జస్టిస్‌తో ఏకసభ్య కమిషన్..

ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమాలను దృష్టిలో ఉంచుకుని వర్గీకరణపై నివేదిక సమర్పించి తగు సూచనలు చేయడానికి (1952లో కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం ప్రకారం) కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు (02.09.1996) ఒక ప్రకటన చేశారు. రిటైర్డ్ జస్టిస్ పి రామచంద్రరాజుతో (జీవో నెం.99, తేదీ: 10.09.1996) వర్గీకరణపై నివేదిక సమర్పించేందుకు ఏకసభ్య కమిషన్ ఏర్పాటైంది. రామచంద్రరాజు కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అభిప్రాయాలు సేకరించి 1996 మే 28న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. రామచంద్రరాజు కమిషన్ నివేదిక పరిశీలనకు (జీవో నెం.66, 1997 జూన్ 2న) మంత్రులు తమ్మినేని సీతారాం, కె.చంద్రశేఖర్, నిమ్మల కిష్టప్ప ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. రామచంద్రరాజు నివేదికను పరిశీలించి నేతల అభిప్రాయాలు సేకరించి సిఫారసులన్నింటికీ ఆమోదం తెలియజేస్తూ 1997 జూన్ 4న కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

రామచంద్రరాజు కమిషన్ రిపోర్టు ఆధారంగా, ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సిఫారసుల మేరకు షెడ్యూల్డ్ కులాలకున్న 15శాతం రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరిస్తూ 1997 జూన్ 6న జీవో నెం.68 జారీ అయ్యింది. మాదిగ గ్రూపు షెడ్యూల్డ్ కులాలలో రెండవ వెనుకబడిన కులాల గ్రూపుగా పరిగణించి 18 ఉప కులాలను బి గ్రూపులో చేర్చి, 7 పోస్టులు అనగా 44.6శాతం రిజర్వేషన్‌ను కేటాయించి నియామకపు 100 పాయింట్ల రిజర్వేషన్ రోస్టర్‌లో 95 పాయింట్లను మాదిగలకు కేటాయించడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ ప్రకారం బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి 1997 జూన్ 7న జీవో నెం.69 జారీ చేశారు.

# కరువు లేని సీమ నా సంకల్పం

## సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



శ్రీశైలం(చైతన్యరథం): రాయలసీమలో కరువును పారదోలటమే మనందరి సంకల్పం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కృష్ణా జలాలు పారించి రాయలసీమను రతనాల సీమ చేయటమే తమ ధ్యేయమన్నారు. శ్రీశైలంలో గురువారం స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం సున్నిపెంటలో నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నీళ్లుంటే సంపద సృష్టించ వచ్చున్నారు. దాని వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.. తద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. సామాజిక న్యాయం కూటమి ప్రభుత్వ సిద్ధాంతం అన్నారు.

- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- సామాజిక న్యాయం కూటమి ప్రభుత్వ సిద్ధాంతం
- రైతాంగం మీద మమకారం ఉన్న ప్రభుత్వం మనది
- పేదరికం లేని సమాజం నా లక్ష్యం
- ఏపీని అన్నింటా అగ్రగామిగా నిలుపుతా
- సంపద పెంచి, సంక్షేమం అందిస్తాం
- దివ్యక్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి
- సున్నిపెంట నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి..



### అభివృద్ధిలో అగ్రస్థానం..

పేదరికంలేని సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి. ఇంకోపక్క అభివృద్ధి చేయాలి. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి. అందుకోసమే యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. వినూత్నంగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. శ్రీశైలంలో ఉండే పిల్లలకు అమెరికాలో ఉండే న్యూయార్క్‌లో పనిచేసే శక్తిని ఇవ్వాలనేది నా అభిమతం. ఇప్పటికే 25 ఏళ్ల కిందట ఉమ్మడి రాష్ట్రంలో నేను చేసిన అభివృద్ధి మీరు చూశారు. విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్ నగరాన్ని మీరు చూశారు. ప్రపంచమంతా విస్తరించిన తెలుగు ఐటీ ప్రొఫెషనల్స్‌ను చూశారు. ఇంతచేసినా ఎవరో కొత్త బిచ్చగాడు వస్తే, ఏదో చేస్తారని ఓట్లు వేశారు. వాళ్లు అడవి పందుల మాదిరి మొత్తం చెడగొట్టి పోయారు. సర్వనాశనం చేసి.భ్రష్టుపట్టించి, విధ్వంసం చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు అవన్నీ సరిదిద్దాలంటే నాకు ఐదు, పదేళ్లు పట్టేలా ఉంది. కానీ నాకొక సంకల్పం ఉంది. మా కూటమిని మీరు చూస్తే.. నేను, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ.. అందరం ఒక దృఢ సంకల్పంతో ఉన్నాం. అభివృద్ధిని పరిగెత్తిస్తాం. రాబోయే రోజుల్లో ఏపీని తిరిగి నెం.1 స్టేట్‌గా తయారుచేసే బాధ్యత మాది

### సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం

జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి, ప్రతి మతానికి, ప్రతి వర్గానికీ న్యాయం చేయడం మా పార్టీ సిద్ధాంతం. ఇటీవల ఎన్నికల్లో సీట్లు కూడా.. నంద్యాల ఎంపీగా శబరికి టిక్కెట్ ఇస్తే, పక్కన కర్నూలు ఎంపీగా కురుబ కులానికి చెందిన నాగరాజుకు అవకాశం ఇచ్చాం.అనంతపురంలో బోయవర్గానికి చెందిన వ్యక్తికి ఎంపీ టిక్కెట్ ఇచ్చాం. నంద్యాలలో మైనారిటీవర్గానికి చెందిన ఫరూక్‌కు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి, మంత్రిగా చేశాం. కర్నూలులో వైశ్య కులానికి చెందిన టీజీ భరత్‌ను ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి మంత్రిని చేశాం. సామాజిక న్యాయం జరగాలి. అన్ని వర్గాలకు న్యాయం జరగాలి. ఈ ప్రభుత్వం అందరిది. నేను మీ అందరి వాడిగా ఉంటానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### పేదరిక నిర్మూలన దిశగా..

గ్రామాల్లో పేదవాళ్ల పైకి తీసుకొచ్చే బాధ్యత ధనవంతులు తీసుకోవాలి. గతంలో నేను ఒక ఫార్ములా తెచ్చాను. పీ-3(పబ్లిక్, ప్రైవేట్ పార్ట్ నర్ షిప్) మోడల్లో హైదరాబాద్ బాగుపడింది. హైదరాబాద్‌లో రోడ్లు, టెలి కమ్యూనికేషన్లు, కరెంట్.. ఇవన్నీ ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో వచ్చాయి. ఇప్పుడు నేను మాట్లాడేది పీ-4. అంటే సమాజంలో ఇప్పటికే అభివృద్ధి చెందిన వాళ్లు.. పేదవాళ్లను పైకి తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలి. పైనుండే పదిమంది కింద ఉండే 25 మందికి చేయూత ఇవ్వగలిగితే పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. అదే నా జీవితాశయం, నా సంకల్పం. తప్పకుండా ఈరోజు మల్లన్న సాక్షిగా చెబుతున్నా ఇది సాధించి తీరుతామని మీ అందరికీ హామీ ఇస్తున్నానని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### ఆదాయం పెంచి పేదలకు పంచుతా

ఈరోజు ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు పెట్టి పింఛన్లు ఇస్తున్నాం. నేను ఒకటే హామీ ఇస్తున్నా. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ, ఆ సంపద పేద వాళ్లకు పంచడం తెలిసిన పార్టీ మనది. మొన్నటివరకు పరిపాలించిన పార్టీ దోచుకోవడం తెలిసిన పార్టీ. దాచుకోవడం, దోచుకోవడం, వ్యవస్థలను విధ్వంసం చేయడం, నిద్రలేస్తే అబద్ధాలు చెప్పడం. అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా కాలేదు.. అప్పుడే నేను ఏమీ చేయలేదని మాట్లాడుతున్నారు.ఒక పక్క అభివృద్ధి చేస్తా, ఒక పక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తా, ఇంకోపక్క ఆదాయం పెంచుతా. పెంచిన ఆదాయం ఈ పేదవాళ్లకు పంచే బాధ్యత తనదని సీఎం చంద్రబాబు అన్నారు.

మంచి వర్షాలు పడి ఒక్కసారి రిజర్వాయర్లు నిండితే ఐదేళ్ల పాటు కరువు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే గతంలో ప్రాజెక్టుల కోసం రూ.68వేల కోట్లు ఖర్చుపెట్టాం. మైక్రో ఇరిగేషన్ తీసుకొచ్చాను. డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చాను. కానీ వైసీపీ వచ్చిన తర్వాత అన్నీ ఆపేశారు. ఈ రోజు వర్షాలు బ్రహ్మాండంగా పడ్డాయ్, దేవుడు కరుణించాడు.అన్నిరిజర్వాయర్లలో నీళ్లు నింపి, వాటిని పొదుపుగా వాడుకుని అక్కడ నుంచి మీకు సంపద సృష్టించే మార్గాలు,ఆదాయం పెంచేమార్గాలు ఎన్ని ఉన్నాయో అన్నీ నేర్పించే బాధ్యత నాది,మాది. ఈ ప్రక్రియలో మీరు కూడా పూర్తిగా అనుసంధానమైతే మనకు మంచి జరుగుతుంది. రాష్ట్రానికి మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

### కరువు లేని సీమ ఎన్టీఆర్ సంకల్పం

దేనికైనా ఒక దూరదృష్టి ఉండాలి. రాయలసీమలో కరువు లేకుండా చేయాలి. అది దివంగత ఎన్టీ రామారావు కల. కృష్ణా మిగులు జలాలను తెలుగుజాతి అవసరాలకు వాడుకోవచ్చని మొట్టమొదటిసారిగా చెప్పిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు. ఆ రోజు ఆయన ఒకటే ఆలోచించారు. రాయలసీమకు నీళ్లివ్వాలనేది ఆయన సంకల్పం. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకి నీళ్లు ఇవ్వాలంటే పైపులు భూమిలో వేసి తీసుకువెళ్లాలనే ప్రతిపాదనలు వస్తే.. కాలువల ద్వారా అయితే రాయలసీమకు నీళ్లివ్వచ్చుని ఆలోచించి, అందుకు అనుగుణంగా తెలుగుగంగ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీ-నీవా, ఎస్సార్బీసీ, నగరి-గాలేరు అన్ని కాలువలు, రిజర్వాయర్లు ప్రారంభించింది ఆయన.. అవి పూర్తి చేసింది నేను. ఇన్ని చేసినా రాజకీయాలకు అర్హతలేని వ్యక్తికి పట్టం కట్టారంటే ఎక్కడో మనలో ఇంకా చిన్న లోపం ఉంది. ఆయన ఐదేళ్లు ఉన్నాడు. నేను ఆ పేరు కూడా చెప్పను. మీకు నచ్చిన పేరు పెట్టుకోవచ్చు. ఐదేళ్లలో ఆయన మొత్తం రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు పెట్టిన ఖర్చు చూస్తే.. రూ.19 వేల కోట్లు. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల మొత్తం బడ్జెట్ రూ.7లక్షల కోట్లయితే సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ఖర్చు చేసిన రూ.69 వేల కోట్లు. అదీ రైతాంగం మీద మన ప్రభుత్వం చిత్తశుద్ధి అంటూ జగన్ పేరు ఎత్తకుండానే సీఎం చంద్రబాబు విమర్శించారు.

హంద్రీ-నీవా.. ఐదేళ్లలో రూ.5,520 కోట్లు మనం ఖర్చు పెడితే ముష్టి రూ.515 కోట్లు ఖర్చు పెట్టారు. గాలేరు-నగరి సుజల స్రవంతికి మనం రూ.2,056 కోట్లు పెడితే రూ.448 కోట్లు ఖర్చు పెట్టాడు. రాయలసీమలోనే మనం రూ.12 వేల కోట్లు ఖర్చు పెడితే అతను ఖర్చు పెట్టింది రూ.2,011 కోట్లు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ముందు రాయలసీమకు మిగులు జలాలు అవసరం లేదని ఆనాటి పాలకులు లిఖితపూర్వకంగా ఇస్తే, దానికోసం పోరాడాం. మిమ్మల్ని అందరినీ ఒకటే కోరుతున్నా. ఏ వ్యక్తి వల్ల, ఏ పార్టీ వల్ల మనకు న్యాయం జరిగింది, జరుగుతుంది అనే ఆలోచన మీలో ఉండాలి. మొన్న ఈ ఆలోచన మీకు వచ్చింది, అది ఎప్పుడూ ఇలాగే ఉండాలి. మొన్న ఎన్నికలు ఒక సునామీ. ఒక్కొక్క సీటులో 90 వేల మెజారిటీ. నేను ఆరోజే చెప్పాను. రాబోయేది సునామీ. ఈ సునామీలో చిత్తుచిత్తుగా ఊడ్చుకుపోతారు అని చెప్పాం అదే జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు.

### నీటితోనే అభివృద్ధి

ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమలో ఉద్యాన పంటలు బ్రహ్మాండంగా పండుతాయి. వాటికి సంబంధించిన పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత నాది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్‌కి ఎక్కువ రావాలి. మనం పండించే పంటలు ప్రపంచం మొత్తం విక్రయించాలి. అందుకోసం ఇప్పటికే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో 4 ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. అన్ని ప్రాంతాలకు అనుసంధానంగా నేషనల్ హైవేస్ వచ్చేశాయి. కరెంట్ కూడా ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. రాయలసీమలో పెద్దఎత్తున పరిశ్రమలు వస్తే వేరే ప్రాంతాలవాళ్లు ఈ ప్రాంతానికి ఉపాధి వెతుక్కుంటూ కోసం వస్తారని సీఎం చంద్రబాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, తదితరులు పాల్గొన్నారు.



# రాళ్ల సీమను రతనాల సీమగా చేస్తా

మడకశిర(చైతన్యరథం): అసమర్థత, అవినీతితో వైసీపీ ప్రభుత్వం రాయలసీమకు అన్నివిధాలా అన్యాయం చేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. సీమ రైతులకు కనీసం డ్రిప్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని, సాక్షి మీడియాకు మాత్రం ప్రకటనల రూపంలో రూ.403 కోట్లు దోచిపెట్టారని, ఇది ఎవరి సొమ్మని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై నిధులు ఖర్చు చేయకుండా సర్వేరాళ్లపై తనబొమ్మలకు జగన్ రూ.700 కోట్లు తగలేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆదాయం నిల్... అప్పులు మాత్రం ఫుల్ అని అన్నారు. ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీ రూపంలో ప్రతి ఏటా రూ.72వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో కష్టపడి రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. రామన్న, ఓబుళమ్మ అనే వృద్ధులకు వారి ఇళ్లకెళ్లి స్వయంగా పింఛను డబ్బు అందజేశా రు. అనంతరం రంగనాథ్ అనే రైతుకు చెందిన మల్బరీ పంటను పరిశీలించి షెడ్డులో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామాన్ని కలియ తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మొదటగా ఎన్నరూ చెన్నాగిదురా అని కన్నడలో పలకరించారు.

## ఈ పేదల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ తనంతో ఉంటుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా మీ అందరికీ చెప్పే చేస్తుంది. చరిత్రలో మొదటిసారి ఒకేరోజున 97 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. గత నెల రూ.4,408 కోట్లు, ఈనెల రూ.2,730కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఏడాదికి రూ.33,500 కోట్లు పింఛన్లకు ఖర్చు చేయ బోతున్నాం. ఈ గుండుమల గ్రామంలోనే 398 మందికి రూ.16.82 లక్షలు ఇస్తు న్నామంటే అదీ పేదలపై మా ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. ఈ ప్రభుత్వం పేదల ప్రభు త్వం..మీకు అండగా ఉంటుంది.

## గత పాలకులు విలాసాలకు అలవాటు పడ్డారు

పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లు మీరు చూశారు. పాలన ఎలా ఉండాలో కూటమి ప్రభుత్వం చూపిస్తుంది. గడిచిన ఐదేళ్లలో చరిత్రలో చూడని నష్టాన్ని చూశాం. అన్నివ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో బంగారం లాంటి రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారు. ఆదాయం నిల్... అప్పులు మాత్రం ఫుల్‌గా ఉన్నాయి.పేదలు ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వలేదు కానీ రూ.500 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నారు.మేము పాలకులంకాదు..సేవకులం. నియంతలు కూడా చేయనన్ని దుర్మార్గపు పనులు గత పాలకులు చేశారు. దొరికింది దోచుకున్నారు. ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు విడుదలచేసి గత ప్రభుత్వ అక్రమాలు, తప్పిదాలు మీ కళ్ల ముందు పెట్టాను.

## రతనాల సీమ చేసే బాధ్యత మాది

ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లా కరవు జిల్లా. నీళ్లు లేక కరవుతో అల్లాడు తుంటే పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటుచేశాం.నీళ్లిస్తే బంగారం పండించే రైతాంగం ఉమ్మడి అనంతజిల్లాలో ఉంది. నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమ చేశారు.ఆ రాళ్ల సీమను మళ్లీ రతనాల సీమ చేసే బాధ్యత మాది.

- అనంతపురంను అగ్రభాగాన నిలబెడతా
- మళ్లీ బిందు సేద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం
- రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్లు నిర్మిస్తాం
- మడకశిరలో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం
- ఆదాయాన్ని పెంచుతాం... పేదలకు పంచుతాం
- గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసింది
- దొంగలను నమ్మి మోసపోవద్దు.. జాగ్రత్తగా ఉండాలి
- వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు శుభపరిణామం
- ఎవరూ నష్టపోకుండా అందరికీ సామాజిక న్యాయం
- మడకశిర పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు



భగవంతుడు ఇక్కడ మంచి వాతావరణం ఇచ్చారు. పట్టు పరిశ్రమ బాగా ఉంది. నలుగురికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. వరుణ దేవుడు కూడా కరుణిస్తున్నారు. మేము చెప్పేవి విన్నాక మీ ఇంట్లో చర్చించండి...వాటిని అనుసరిస్తే మీ జీవితాలు మారడానికి అవకా శం ఉంటుంది.

## సీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

"2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. కానీ గత ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది? అని ప్రశ్నించారు. ఈ జిల్లాకు నీరిస్తే అన్ని ప్రాంతాలకంటే అగ్రస్థానంలో ఉంటుంది. ఉదయమే శ్రీశైలం వెళ్లి మల్లన్న దర్శించు కుని కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. 20 ఏళ్లలో ఎప్పుడూ జూలైలో శ్రీశైలం నిండలేదు... కానీ ఈ ఏడాది నిండింది. అనంత జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. పండ్లు, మల్బరీ, వక్క తోటలను ప్రోత్సహిస్తాం. గిట్టుబాటు ధర అందిస్తాం. మళ్లీ బిందు సేద్యాన్ని అందు బాటులోకి తీసుకొస్తాం. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరవు రాదు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. హంద్రీనీవా పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

## రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్ల నిర్మాణం

"హంద్రీనీవాలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో రాళ్లపల్లి, రత్నగిరి వద్ద రిజ ర్వాయర్లు నిర్మిస్తాం. ఈ రెండు రిజర్వాయర్లు నిర్మిస్తే ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది. ఆర్.అనంతపురం వద్ద 1600 ఎకరాల భూమి ఉంది. అందులో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. ఇక్కడి వారికి ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. త్వరలోనే నైపుణ్య గణన ప్రారంభిస్తాం. యువతలో నైపుణ్యం పెంచి పని చేసే విధానా నికి శ్రీకారం చుడతాం. పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం.

## వక్క మార్కెట్ ఏర్పాటు చేస్తాం

వక్క రైతుల కోసం వక్క మార్కెట్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తాం. మడకశిర పట్టణానికి రింగు రోడ్డును రూ.60 కోట్లతో నిర్మిస్తాం. అన్ని గ్రామాలకు కుళాయి ద్వారా నీళ్లిస్తాం. అగలి మండలంలో గాయత్రి కాలనీలో ప్రభుత్వ భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. సప్తదేవత ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. మడకశిరను రెవెన్యూ డివిజన్ చేసే అంశంపై నిర్ణయం తీసుకుంటాం. పుట్టపర్తి నుంచి వచ్చే జాతీయ రహదారి 7ను 44వ జాతీయ రహదారికి అనుసంధానం చేసి పెనుకొండ, గుడిబండ, మడకశిర, అమరావపురంను హైవేతో అనుసంధానం చేస్తాం. హిరియోరికి జాతీయ రహదారిని అనుసంధానం చేస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పేదలం దరికీ ఇళ్లు కట్టించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలం ఇస్తాం. కొత్తగా కట్టే ఇళ్లకు రూ.4 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున అందిస్తాం.

## అన్ని కులాలకు న్యాయం జరగాలి

ఈ రోజే సుప్రీంకోర్టు వర్గీకరణపై తీర్పు ఇచ్చింది. 1996లోనే నేను సామాజిక న్యాయం కోసం ఏబీసీడీ వర్గీకరణ విధానం తీసుకొచ్చా. నాడు తీసుకున్న నిర్ణయం సబబేన ని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మేము సామాజిక న్యాయం కోసం ముందుకు వెళ్లాం. అన్ని కులాలు, అన్ని మతాలకు న్యాయం జరగాలి. ప్రధాని మోదీ కూడా ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపారు...ఇది శుభపరిణామం. ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగేలా ఏబీసీడీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేస్తాం.

## సంపద సృష్టించి పేదలకే పంచుతాం

మన భవిష్యత్ మార్చుకోవడం మన చేతుల్లోనే ఉంది. నీరు సంపద సృష్టిస్తుంది... ఆ సంపద ఆదాయాన్ని పెంచుతుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తే పేదలకు పింఛన్లు, పిల్లలను బాగా చదివించవచ్చు. అప్పులు తెస్తే అప్పుల్లోనే కూరుకుపోతాం. పేదలందరికీ పింఛన్లు, సంక్షేమాలు అందిస్తేనో సమస్య పరిష్కారం కాదు. శాశ్వతంగా పేదరికం పోతే న్యాయం జరుగుతుంది. సంపద సృష్టించి ప్రపంచంలో అగ్రభాగాన ఉంచుతాం.

## అనంతపురంను అగ్రభాగాన నిలబెడతా

రైతులను ఆదుకుంటాం. సోలార్ ప్రాజెక్టుకు కూడా ముందుకు వస్తే ఏర్పాటు చేస్తాం. మన ఊరిలోనే కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. మీ ఇళ్లు, పొలాలకు ఇక్కడి నుండే విద్యుత్ ఇవ్వొచ్చు. దొంగలను నమ్మి మోసపోవద్దు. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తాం. పేదవాడికి రూ.5లకే అన్నం పెడతాం. కష్టపడతాం... సంపాదిస్తాం... ఆదాయం పెంచుతాం... పేదలకు ఆదాయాన్ని పంచడం నిరంతరం కొనసాగుతుంది. నా సంకల్పం... పేదరికం లేని దేశం.. పేదరికం లేని రాష్ట్రం... పేదరికం లేని గ్రామం. నా సంకల్పానికి మీరంతా అండగా ఉండాలి. ఎం.ఎస్.రాజు పోరాట యోధుడు. మడకశిరకు ఏం కావాలో అది చేస్తాం. అనంతపురం జిల్లాను అగ్రభాగాన పెట్టే బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు.







పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# జగన్‌కు దారేది!?

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

## బాబు పోలిక సమంజసమే..

# జగన్.. ఎస్కోబారే!

మన్నవ సుబ్బారావు

[illegible]

# అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు | గుండుమలలో స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి







మడకశిర(చైతన్యరథం): సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుండుమలలో చంద్రబాబు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. వారికి అవసరమైన సాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వెళ్లిన సీఎం చంద్రబాబు గుండుమల గ్రామమంతా కలియతిరిగారు. 'ఏమమ్మా బాగున్నారా' అంటూ మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మరోవైపు గ్రామంలోని కరియమ్మ దేవాలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా గుండుమల గ్రామస్తులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. ముఖ్యమంత్రిగా తొలిసారి శ్రీసత్యసాయి జిల్లాకు వచ్చిన చంద్రబాబుకు గుండుమలలో కార్య కర్తలు, అభిమానులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. గుండుమలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఓబులమ్మ కు వితంతు పెన్షన్, పులమాసి రామన్నకు వృద్ధాప్య పెన్షన్‌ను స్వయంగా సీఎం చంద్రబాబు అందజేశారు. గుండుమల గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు.

## రూ. 4వేలకు పెన్షన్ పెంచిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**- వృద్ధాప్య పెన్షన్ అందుకున్న పులమాసి రామన్న మనోభావం**

జులై నుంచి రూ.4,000 పెన్షన్ మొత్తాన్ని అంద జేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు.ఇచ్చినమాట ప్రకారం వృద్ధాప్య పెన్షన్ మూడు వేల నుంచి నాలుగు వేలకు పెంచిన ముఖ్య మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం. ఎవరూ పట్టించుకోని మాలాంటి వృద్ధులకు ఈపింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో నెలనెలా పింఛన్ కోసం ఆఫీసుల చుట్టూతిరుగుతూ..పడిగాపులు కాసే వాళ్ళం. ఇప్పుడు సాక్షాత్తు ముఖ్యమంత్రే ఇంటికి వచ్చి పెన్షన్ డబ్బులిస్తుంటే చంద్రన్న పండుగలా వుందని సంతోషం వ్యక్తం చేశారు.

### పులమాసి రామన్న వివరాలు

వాల్మీకి బోయ బీసీ సామాజిక వర్గానికి చెందిన 70 ఏళ్ల పులమాసి రామన్న వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ముగ్గురికి వివాహమై విడి విడిగా నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు మారుతి ఎంఏ, బీఈడీ పూర్తి చేసి వాటర్ వర్క్స్ విభాగంలో దినసరి కూలిగా పనిచేస్తున్నాడు. అలాగే ఆయన భార్య కామాక్షి బీఎస్సీ బీఈడీ చదివి ప్రైవేట్ పాఠ శాలల్లో టీచర్‌గా పనిచేస్తున్నారు. రెండో కుమారుడు ఏడవ తరగతి వరకు చదివి కూలి పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన భార్య పూల వ్యాపారం చేస్తూ కొద్దిగా సంపాదిస్తోంది. వీరి కుటుం బం క్రమం తప్పకుండా సత్సంగ్ భజన కార్యక్రమా లు చేస్తున్నారు. రామన్నకు జీవనోపాధికి ప్రధాన వనరు ప్రభుత్వం నుండి ప్రతినెలా అందుకుంటున్న వృద్ధాప్య పింఛన్ మాత్రమే. రామన్న స్వగ్రామంలో తన పిల్లలకు వ్యక్తిగత ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించడంతోపాటు బీఎస్సీ బీఈడీ చదివిన తన పెద్ద కుమారుడి భార్యకు ఉపాధి కల్పించాలని కోరారు.

పెన్షన్ దారుల కష్టాలు విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.. రామన్నకు భూమితో పాటు, వారి బిడ్డలకు ఉపాధి కూడా కల్పిస్తామని, ఓబులమ్మ కు ఇల్లు కూడా కట్టించి ఇస్తామన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం గుండుమల నుంచి బయలు దేరి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డీఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## పెన్షన్ సాయంతో.. సంతోషంగా ఉన్నాం

**- వితంతు పెన్షన్ అందుకున్న ఓబులమ్మ మనోభావం**



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకతో.. మా కుటుం బం సంతోషంగా ఉంది. అవ్వ తాతలపై ప్రేమతో పింఛన్ రూ.4వేలుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందు కోవడం చాలా ఆనందంగా ఉంది. పెన్షన్‌తోపాటు..మా కుటుంబం ఇతర పథకాల ద్వారా కూడా లబ్ధి పొందుతు న్నాము. ఏ చీకు, చింతలేకుండా జీవిస్తున్నాం.టీడీపీ ప్రభుత్వంలో..సుభిక్షంగా వుంటా మన్న నమ్మకం ఏర్పడింది. సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞత లు. ఈ ప్రభుత్వమే కొనసాగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాం.

### ఓబులమ్మ వివరాలు

షెడ్యూల్ కులం మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓబులమ్మ భర్త పది సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించారు. ఓబులమ్మ కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరంతా వివాహమై విడివిడిగా నివసిస్తున్నారు. ఆమె ఇద్దరు కుమారులు బెంగళూరులోని ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో సహాయకులుగా పనిచేస్తు న్నారు. ఆమె వ్యవసాయ కూలీగా పనిచేస్తూ, చుట్టు పక్కల ఇళ్లలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఆమె ప్రధానంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ 4000 రూపాయల పైనే ఆధారపడి జీవనం సాగిస్తోంది. 25 ఏళ్ల క్రితం సొంతంగా నిర్మించిన పాత ఇల్లు కూడా పై కప్పు దెబ్బతింది. స్వగ్రామంలోనే తన పిల్లలకు వ్యక్తిగత ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

చైతన్యరథం

## శ్రీశైల మల్లన్న సేవలో సీఎం చంద్రబాబు

# కృష్ణమ్మకు జలహారతి







శ్రీశైలం(చైతన్యరథం): ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, ఆరవ అష్టాదశ శక్తిపీఠం, ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలం శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి సారి నంద్యాల జిల్లాలో పర్యటించిన ఆయన.. అచ్చ తెలుగు పంచెకట్టులో మల్లన్న, అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వ చనం చేశారు. ముందుగా రత్నగర్భ గణపతిని దర్శిం చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మ వారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆలయం బయట.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దాదాపు రూ.12కోట్ల ఖర్చుతో శ్రీస్వామి అమ్మవార్లకు బహూకరించిన బంగారు రథాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఉదయం సున్నిపెంటకు హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, గొట్టిపాటి రవికుమార్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

అనంతరం.. నీలం సంజీవరెడ్డి సాగర్ (శ్రీశైలం) ప్రాజెక్టు వద్దకు చేరుకుని రాయలసీమ నీటిపారుద లకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల మ్యాప్‌లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం డ్యాం ఎస్ఈ శ్రీ రామచంద్ర మూర్తి సాగు నీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు.

తరువాత కృష్ణా నదికి ముఖ్యమంత్రి చంద్రబాబు జల హారతి ఇచ్చారు. కృష్ణమ్మకు చీర, సారె పదిలి వాయనం సమర్పించారు. అనంతరం.. శ్రీశైలం కుడిగట్టు పవర్ ప్రాజెక్టును పరిశీలించారు.



## మల్బరీసాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు ముఖ్యమంత్రి అభినందనలు





మడకశిర(చైతన్యరథం): మల్బరీ పట్టు గుడ్ల సాగు తో ఆదర్శంగా నిలిచిన రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు. గురువారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం మల్బరీ సాగు చేస్తున్న షెడ్‌ను సందర్శించి రైతుతో మాట్లాడుతూ... మల్బరీ సాగులో మరింత ఆర్థిక అభి వృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మల్బరీ రైతు జి.ఆర్ రంగనాథన్ మాట్లాడుతూ తాను సాగు చేస్తున్న పట్టుపురుగుల షెడ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించడం చెప్పలే నంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు.గత 15సంవత్సరాల నుంచి తమ కుటుంబం మల్బరీ సాగును జీవనోపా ధిగా ఎంచుకొని రెండున్నర ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నామని అన్నారు. 2022లో పట్టు పరిశ్రమశాఖ ద్వారా పట్టుపురుగుల పెంపకపు షెడ్డును నిర్మించుకొని పట్టుపురుగుల గుడ్ల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

మల్బరీ తోటను రెండు భాగాలుగా చేసుకొని ప్రతి పంటకు సుమారుగా 90వేల వరకు ఆదాయం పొందు తున్నానని అన్నారు.ఈ మల్బరీ సాగుకు 30వేల వరకు ఖర్చు పోను ప్రతి పంటకు 60వేలు లాభం వస్తుంద న్నారు. పట్టుపురుగుల గుడ్లను పెంచుతూ సంవత్సరా నికి ఎనిమిది పంటల ద్వారా నాలుగు లక్షల ఎనభై వేల వరకు ఆదాయం లభిస్తుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా పట్టు పురుగుల షెడ్డు వరండా నిర్మాణం చేపట్టానని తెలి పారు. ఎంజీఎన్ఆర్ జీఎస్ పథకం ద్వారా షెడ్డుకు రాయితీ లభించిందన్నారు. అదేవిధంగా మల్బరీ తోట సాగు కోసం డ్రిప్ పైప్ లైన్స్ కూడా రాయితీగా పొందా నన్నారు. మల్బరీ సాగుకు అవసరమైన పట్టు గుడ్లు కేజీకి 50రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ అం దించిందని తెలిపారు.పట్టుపురుగులు పెంచే గది శు భ్రం చేసేందుకు, క్రిమిసంహారక మందులకు సైతం ప్రభుత్వం రాయితీ ఇచ్చి సహకరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇలాఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పట్టురీలర్స్ కలిసి పట్టు దారంపై సబ్సిడీ గత మూడు సంవత్సరాలగా నిలిచిపోయిందని, దానిని ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపీ బి కే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి, జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డీఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## అవ్వాతాతల చిరునవ్వులే మా ప్రభుత్వానికి దీవెనలు: లోకేష్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. వేకువజాము నుంచే ఎమ్మెల్యేలు, అధికారులు.. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు.. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళ లు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## రెండో నెలలోనూ సజావుగా పింఛన్ల పంపిణీ

**- హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను వరుసగా రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేయటంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తంచేశారు. 64 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని గురువారం ఉదయం నుంచీ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైందన్నారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని పవన్ స్పష్టం చేశారు.

## గనుల వెంకటరెడ్డి సస్పెన్షన్, ఏసీబీ విచారణ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

అమరావతి: గనుల శాఖ మాజీ డైరెక్టర్, ఏపీఎం డీసి మాజీ వీసీ, ఎండీ వెంకటరెడ్డిని సస్పెండ్ చేసి, ఆయన అక్రమాలపై ఏసీబీ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గనులు, ఇసుక తవ్వకాలు అంశాల్లో అక్రమాలు చేశారంటూ వెంకటరెడ్డి మీద అభియోగాలు ఉన్నాయి. ఇసుక టెండర్లు,అగ్రిమెంట్లల్లో నిబంధనలు ఉల్లంఘించారని, సుప్రీం కోర్టు, ఎన్జీటీ ఆదేశాలను ఖాతరు చేయకుండా ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని గనులశాఖ అంతర్గత నివేదికలో పేర్కొంది. 2021-24 మధ్య గనులు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చేశారని నివేదికలో తెలిపింది. వీటిపై ప్రాథమికంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూరేలా వెంకటరెడ్డి వ్యవహరించారని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చి, ఈ మేరకు సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ కింద సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. సస్పెన్షన్ సమయంలో ఆయన హెడ్ క్వార్టర్స్ ను విడిచి వెళ్ళకూడదంటూ ఆదేశాలు ఇచ్చింది. కోస్ట్ గార్డ్‌లో సీనియర్ సివిలియన్ ఆఫీసర్‌గా పని చేస్తూ గత ప్రభుత్వ హయంలో ఏపికి డిప్యూటేషన్‌పై వచ్చిన వెంకటరెడ్డి గనుల శాఖలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.

# మమ్మల్ని మన్నించండి కామ్రేడ్

- సీపీఎం నేతల గృహనిర్బంధంపై నొచ్చుకున్న మంత్రి లోకేష్
- కొందరు పోలీసుల తీరు ఇంకా మారలేదని విమర్శ



అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు మడకశిర నియోజకవర్గం పర్యటన సందర్భంగా ఆ ప్రాంత సీపీఎం నేతలను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ క్షమాపణలు చెప్పారు. తమని మన్నించాల్సిందిగా సీపీఎం నేతలను కోరారు. గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులకు మా కూటమి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. గత ఐదేళ్ల పరదాల ప్రభుత్వం పోయినా ఇంకా కొంత మంది పోలీసుల తీరు మార లేదు. ఇటువంటి అప్రజాస్వామిక అరెస్టులను పున రావృతం కానివ్వం. ప్రభుత్వాన్ని ప్రజాపక్షమై ప్రశ్నించేహక్కు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కులను కాపాడతాం. ఇకపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ ముఖ్య అధికారులను లోకేష్ కోరారు.

## రేపు అమరావతికి ఐఐటీ నిపుణులు

- మద్రాస్, హైదరాబాద్ నుంచి రెండు బృందాలు
- నిలిచిపోయిన భవనాల పటిష్టతపై అధ్యయనం
- రెండురోజుల పాటు రాజధానిలో పర్యటన

అమరావతి(చైతన్యరథం): రాజధానిలో అసంపూర్తిగా నిలిచిన కట్టడాల సామర్థ్యాన్ని అధ్యయనం చేసేందుకు ఐఐటీ నిపుణులు శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. వాటి స్థితిగతులు, నిర్మాణాల పటిష్టత, ఇతర సాంకేతిక అంశాలను వారు పరిశీలించనున్నారు. సెక్రటేరియట్, హెచ్ఓడీ కార్యాలయాల టవర్లతో పాటు హైకోర్టు భవనాన్ని ఐకానిక్ కట్టడంగా నిర్మించేలా నాటి టీడీపీ ప్రభుత్వం పనులు మొదలు పెట్టింది. దీనికోసం భారీ ఫౌండేషన్‌లతో పునాదులు కూడా వేసింది. అయితే వైసీపీ ప్రభుత్వం రావడంతో పునాదుల దశలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి. ఈ భవనాల ఫౌండేషన్ సామర్థ్యాన్ని పరిశీలించే బాధ్యతను ఐఐటీ మద్రాస్‌కు అప్పగించింది. ఇక ఐఏఎస్ అధికారుల నివాసాలు, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్ల నాణ్యతను అంచనా వేసే బాధ్యతను హైదరాబాద్ ఐఐటీకి అప్పగించింది. ఐఐటీ మద్రాస్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ఇద్దరేసి ఇంజినీర్ల బృందాలు శుక్రవారం అమరావతికి రానున్నాయి. ఈ రెండు బృందాలు రెండురోజుల పాటు అమరావతిలో పర్యటించి కట్టడాలను పరిశీలించి వాటి నాణ్యత, సామర్థ్యాన్ని అంచనా వేయనున్నాయి. అమరావతి పర్యటనలో భాగం గా సీఆర్‌డీఏ అధికారులతో రెండు బృందాల్లోని ఇంజినీర్లు విడివిడిగా సమావేశం కానున్నారు.

### ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబుదే

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం!

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి(చైతన్యరథం): ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం హర్షణీయమన్నారు. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని, అందరికీ న్యాయం జరగాలనే లక్ష్యంతో 1996-97లో ఎస్సీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణను తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అమలు చేసిన ఘనత నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకి దక్కిందని ఆయన తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 నుంచి 2004 వరకు వర్గీకరణను అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు అమలు చేశారని తెలిపారు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన సమయంలో కూడా చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఆ రోజు చంద్రబాబు తీసుకొచ్చిన చట్టం వర్గీకరణకు బలం చేకూర్చిందన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమ నేత మందకృష్ణ సుదీర్ఘంగా పోరాటం చేశారని రమేష్ అభినందించారు. ఈ అంశంపై ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా పోరాటం చేస్తోందని, ఎంతో మంది నేతలు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. 30 ఏళ్లగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణకు, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్పట్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన చంద్రబాబుకు ఎమ్మార్పీఎస్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలూరి రాజేష్, పరిశ పోగు రాజేష్, పోలుమట్ల ప్రేమ్ కుమార్, ఈపూరి పెద్దబ్బాయి, రామారావు, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఫలించిన మాదిగల పోరాటం

**- కేఎస్ జవహర్**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి కేఎస్ జవహర్ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగల చిరకాల పోరాటానికి ఫలితం దక్కింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించటం చరిత్రలో నిలిచిపోతుంది. ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు ఎప్పుడూ సానుకూలంగానే వ్యవహరించారు. సామాజిక న్యాయం పాటించే పేటెంట్ హక్కు టీడీపీదేనని మరోసారి స్పష్టమైంది. కులాల మధ్య చిచ్చు పెట్టి జగన్ చలికాచుకున్నారు. మాదిగలను కేవలం తన ఓటు బ్యాంకుగానే జగన్ చూశారు తప్ప ఏనాడూ వర్గీకరణపై మాట్లాడలేదు. వర్గీకరణ కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మాదిగలకు సుప్రీం తీర్పు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. దళితులంతా ఐక్యతతో ముందుకు సాగాలి. దళితజాతి విద్య, వైద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి. ఎస్సీలంతా అన్నదమ్ముల్లాగా కలసి వున్నాం...భవిష్యత్తులో కూడా కలిసే ఉంటాం. మాదిగలకు రాజ్యాంగ ఫలాలు అందాలని జవహర్ ఆకాంక్షించారు.



## పోలీసు భద్రతకు పొన్నవోలు అనర్హుడు

అమరావతి: పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అనర్హులని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ పొన్నవోలు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజ్యాంగ, చట్టబద్ధ పదవులు నిర్వహించినంత మాత్రాన పోలీసు భద్రతకు అర్హులు కాదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రాణహాని లేదని సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఇప్పటికే తేల్చిందని ధర్మాసనం గుర్తు చేసింది. కమిటీ నివేదికపై అభ్యంతరాలుంటే సవాల్ చేసుకోవాలని సూచించింది. ప్రాణహాని ఉందని నిర్ధరణ జరిగి, ప్రభుత్వం భద్రత కల్పిస్తే ఆ ఖర్చు పొన్నవోలే భరించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# పెద్దిరెడ్డి అనుచరులు భూమి లాగేసుకున్నారు...

- తహసీల్దారు రికార్డులు తారుమారు చేశాడు
- వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయండి
- పుంగనూరు సుగాలిమెట్ట బాధితుడి మొర
- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నేతలకు వినతి





మంగళగిరి(చైతన్యరథం): తన భూమిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు వారి పేరుపైకి మార్చు కున్నారని తనకు న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా పుంగనూరు సుగాలిమెట్టకు చెందిన బాధితుడు బి.రాజ శేఖర్‌నాయక్ ఆవేదన వ్యక్తంచేశాడు.మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మాల్యాద్రి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితుడు తన సమస్య చెప్పుకునేందుకు వచ్చాడు. తన భూమిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు స్థాని క జెడ్పీటీసీ రాజునాయక్, అతని సోదరుడు ముని స్వామినాయక్‌లు అక్రమంగా వారి పేరుపైకి మార్చు కున్నారని తెలిపాడు.దీనిపై అప్పటి తహసీల్దార్ మాధవ రాజును ప్రశ్నించగా తమను బెదిరించిరికార్డులు తారు మారు చేశారని, వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

### తన భూమిని ఆక్రమించారు

- సత్యసాయి జిల్లా తనకల్లు మండలం సింగిరివాండ్లపల్లిలో తమ భూమితో పాటు చినీ చెట్లను అదపాల సురేంద్ర, శ్రీనివాస్ తదితరులు ఆక్రమించుకుని ప్రశ్నిస్తే దాడి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుని తమ భూమి తమకు ఇప్పించి న్యాయం చేయాలని పసుపులేటి మంగమ్మ ఫిర్యాదు చేశారు.

- 2015-19లో ఎన్ఎస్ఎఫ్ డీసీ, ఎన్ఎస్ కేఎఫ్‌టీసీ పథకం ద్వారా టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ నుంచి జీవనోపాధి కోసం కార్లు లోనుగా తీసుకున్నామని, కరోనా సమయంలో బాడుగలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో డబ్బులు కట్టాలని ఇబ్బంది పెట్టారని... తాము రుణం చెల్లించలేని స్థితిలో ఉన్నామని రుణమాఫీ లేదా సబ్సిడీ మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఫీజు చెల్లించాలని ఇబ్బంది పెడుతున్నారు

- తెనాలిలోని కేఎస్ఎన్ ఫార్మా కాలేజీలో చదువుతున్నానని, ఫీజు రీయింబర్స్‌మెం ట్ వర్తిస్తున్నా ప్రభుత్వం నుంచి ఫీజు రాకముందే పూర్తి ఫీజు చెల్లించాలని యాజమా న్యం తనను ఇబ్బంది పెడుతుందని నరసరావుపేటకు చెందిన కొల్లిపర లక్ష్మీకావ్య ఆవే దన వ్యక్తం చేసింది.

- రాష్ట్రంలో భూ అక్రమాలు పెరిగిపోయాయని, ఒకరి పేరు మీద ఉన్న భూమిని వారికి తెలియకుండానే మరొకరి పేరు మీదకు మార్చేస్తున్నారని.. ఇలాంటి అక్రమాలను అరికట్టాలని శాఖమూరి నారాయణరావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

- ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన సర్వేసు తన భూమి ఆక్రమణకు గురైందని దానిని విడిపించాలని కోరారు.

### ఎస్సీ కార్పొరేషన్ షాపు కేటాయించాలి

- మాచర్లలో తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఎస్సీ కార్పొరేషన్ షాపు గత టీడీపీ ప్రభుత్వం తనకు కేటాయించిందని, టీడీపీ ఏజెంటుగా 2019 ఎన్నికల్లో కూర్చోవడంతో ఎస్సీ కార్పొరేషన్ షాపు ఇవ్వలేదని... దయ ఉంచి తనకు షాపు కేటాయించాలని పల్నాడు జిల్లా రెంటచింతల మండలానికి చెందిన దేగల సైదరాజు వేడుకున్నాడు.

- తాను టీడీపీ పార్టీకి చెందిన వాడు కావడంతో తనకు రావాల్సిన బిల్లులను గత ప్రభుత్వంలో ఆపేశారని శాఖమూరి ప్రసాద్‌బాబు వాపోయాడు. దేవాలయాల్లో తాను చేసిన కాంట్రాక్టు పనులకు బిల్లులు ఇప్పించాలని అభ్యర్థించాడు.

### ఐదునెలలుగా జీతాలు లేవు.. ఏఎన్ఎంల గోడు

- చిలకలూరిపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న తనకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని లక్కా ఉషారాణి వాపోయారు. ఇల్లు గడవడానికి ఇబ్బందిగా ఉందని తెలిపారు. వెంటనే తమ జీతాలు ఇప్పించాలని ఆమెతో పాటు మరి కొంతమంది ఏఎన్ఎంలు కోరారు.

- వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మీసేవా కేంద్రాలను నిర్వహించే 50 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, కూటమి ప్రభుత్వమే మీ సేవా నిర్వాహకు లను ఆదుకోవాలని రాష్ట్ర మీ సేవా నిర్వహకులు విజ్ఞప్తి చేశారు.

- విజయవాడకు చెందిన మహిళ దివ్యాంగుడైన తన బిడ్డకు వినికిడి పరికరాలను అందించాలని కోరింది. విజయవాడకే చెంది మరో వృద్ధురాలు పింఛన్ కల్పించాలని వేడుకుంది. అలాగే నూజివీడుకు చెందిన మహిళ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సాయం కావాలని వేడుకుంది.





# జగన్మోహన్‌రెడ్డి ఓ మూర్ఖుడు

- టీడీపీ హయాంలో ఒక్క రోజులోనే 98 శాతం పెన్షన్ల పంపిణీ
- తర్వలోనే రాష్ట్రంలో స్కిల్ డెలవప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు
- చిరు వ్యాపారులందరికి తోపు బండ్లు అందచేస్తాం
- రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): ఎవరైతే చిరు వ్యాపారులు బాడుగ బండలపై వ్యాపారం చేస్తున్నారో... వారందరికి తోపుడు బండ్లు ఇస్తానని... రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో... చిరు వ్యాపారులకి తోపుడు బండ్ల అంద చేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని... చిరు వ్యాపారులకి బండ్లు అందచేశారు. దీంతో చిరు వ్యాపారులందరూ నారాయణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ... ఆగస్టు 1వతేదీ చాలా మంచి రోజు అని...ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలందరూ పాల్గొనాలని ఆయన ఆదేశించారన్నారు. ఒక్క రోజులోనే 98 శాతం పూర్తి చేయడం గొప్ప విషయమని చెప్పారు. గత ప్రభుత్వంలో పెన్షన్లు ఐదారురోజులు పంపిణీ చేసి గొప్పలు చెప్పుకునేవారిని నారాయణ మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి మూర్ఖుడని... ఆయన ఎవరి వినడని... ఆయన అనుకన్నదే చేసి... ప్రజల్ని తీవ్ర ఇబ్బందులు గురి చేశాడని విమర్శించారు. కానీ చంద్రబాబునాయుడు సుపరిపాలనలో... 1వ తేదీన ఎటువంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులందరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారన్నారు. దాదాపు 84వేల ఇళ్లకు టీడీపీ నాయకులు వెళ్లి పెన్షన్లు అందిం చారని అన్నారు. ఈ సమయంలో తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపా రులను నారాయణ పలకరించారు. అక్కడున్న వాంత తాము వ్యాపారం చేసుకు నేందుకు వీలుగా తోపుడు బండ్లు కావాలని కోరగా... వారందరికి తోపుడు బండ్లు అందిస్తానని నారాయణ హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 300 వరకు తోపుడు బండ్లు అందించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరి ని గుర్తించి వారికి ప్రత్యేకంగా స్కిల్ డెవలప్ మెంట్‌లో ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. తర్వరలోనే రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## - అధికారులకు సీఎస్ ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఈనెల 15వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాల యంలో ఆయన సంబంధిత శాఖల అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఈ వేడుకల నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేయా లని ఆదేశించారు. అదే విధంగా అదేరోజు సాయంత్రం రాజ్‌భవన్‌లో జరగనున్న ఎట్ హెూం కార్యక్రమానికి సంబంధించి కూడా తగిన ఏర్పాట్లుచేయాలని చెప్పారు. మొత్తం ఏర్పాట్లన్నిటినీ సంబంధిత శాఖలను సమ న్వయం చేస్తూ ప్రోటోకాల్ విభాగం, ఎన్టీ ఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథ కాలపై ప్రజల్లో విస్తృత అవగాహనకు ఆయాశాఖల వారీగా ప్రత్యేక శకటాల ప్రద ర్శనను ఏర్పాటు చేయాలన్నారు. స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కుని రాజ్‌భవన్, హైకోర్టు, అసెంబ్లీ, సచి వాలయం సహా ఇతర ప్రముఖ కార్యాల యాలు, చారిత్రిక భవనాలను విద్యుత్ దీపాలంకరణతో అలంకరించాలని ఆదేశిం చారు. వర్షాకాలమైనందున వర్షం వస్తే ఇబ్బంది కలగని రీతిలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరి పాలన (పొలిటికల్) ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ముందుగా మాట్లాడు తూ 15వ తేదీన విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉ.9గం.ల నుండి 10.30 గం.ల వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్నాయని తెలి పారు. ఈ వేడుకలకు సంబంధించి వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్ప టికై సర్క్యులర్ ద్వారా ఆదేశాలు జారీ చేశా మని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్స వేడు కల అనంతరం అదే రోజు సాయంత్రం 5గం.లకు విజయవాడ రాజ్‌భవన్‌లో ఎట్ హెూం కార్యక్రమం ఉంటుందని, అందుకు కూడా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు పేర్కొ న్నారు. అనంతరం వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

వర్చువల్‌గా పాల్గొన్న శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పోలీస్‌శాఖ తరపును విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్టు వివరించారు. అదే విధంగా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, ఇతర చర్యలు తీసు కుంటామని చెప్పారు.

సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలక్టర్ సృజన, రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు పి.కిరణ్‌కుమార్, రాష్ట్ర అగ్నిమాపక విభా గం డైరెక్టర్ మురళి, డిఎంఇ డా.నర్సిం హం, రవాణా శాఖ కమిషనర్, సిపిడిసిఎల్ ఎండి , ఉద్యానవన శాఖ కమిషనర్, ఆర్ అండ్ బీ సిఇ, ఎన్సీసీ గ్రూప్ కమాండర్, సైనిక్ వెల్ఫేర్ డిజి, తదితర విభాగాల అధికారులు పాల్గొని వారి శాఖల పరంగా చేస్తున్న ఏర్పాట్లపై సీఎస్ కు వివరించారు.

# ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ

- నాడు రాజకీయ లబ్ధి కోసం జగన్ వృద్ధుల ప్రాణాలు తీశాడు
- నేడు సమర్థుడైన చంద్రబాబు నాయకత్వంలో సుపరిపాలన
- అసలైన నాయకులు ఎవరో ప్రజలే గుర్తించాలి
- పెద్దిరెడ్డి, వైసీపీ బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- తాడేపల్లి ప్యాలెస్‌లోకి మంత్రులు, ఎమ్మెల్యేలకే దిక్కులేదు
- ప్రశ్నించే మీడియాకు ప్యాలెస్‌లోకి అనుమతి లేదు..
- బ్లూ మీడియా ముందు మాత్రం తుగ్లక్ సొల్లు కబుర్లు
- ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు





మంగళగిరి(చైతన్యరథం):కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తోందని, సమర్థుడైన చంద్రబాబు నాయకత్వంలో నేడు రికార్డు స్థాయిలో ఒక్కరోజే ఉదయం 10 గంటల వరకు 95 శాతం పింఛన్లను పంపిణీ చేశామని ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. నాడు జగన్ ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసం వృద్ధులను ఎండల్లో తిప్పి 35మంది పింఛన్ దారుల ప్రాణాలను తీశాడని మండిపడ్డారు. ప్రగల్భాలు పలికే నాయకులు ఎవరో.. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకులు ఎవరో ప్రజలే గుర్తించాలని కోరారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

### జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు గమనించాలి

వాలంటీర్లు లేకపోయినా 100 శాతం పింఛన్లు ఒక్కరోజే పంపిణీ చేశాం. గురువారం ఉదయం 10 గంటలకే 95శాతం పింఛన్లు పంపిణీ చేశాం. పింఛన్లను ప్రారంభించి పేదలను ఆదుకున్న మహనీయుడు ఎన్టీఆర్.. పింఛన్ల పెంపు పేరుతో మోసం చేసింది జగన్‌రెడ్డి. నేడు ముందుగానే డ్యామ్‌లు నీటితో కళకళలాడుతున్నాయి. రైతుల ముఖాల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. రైతులకు వరినాట్లు వేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి. జగన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచలనను ప్రజలు గమనించాలి. సుపరిపాలన అందించాలనే కృత నిశ్చయంతో చంద్రబాబు ఉన్నారు.ప్రతిఒక్కరికీ సంక్షేమాన్ని అందించాలని ఆలోచిస్తున్నారు. టీడీపీ నేతలపై దాడులు చేసి దాన్ని మళ్లీ మాపైనే రుద్దేందుకు వైసీపీ నేతలు యత్నిస్తున్నారు. అరాచక ఆలోచనలను జగన్‌రెడ్డి ఆపకుంటే భవిష్యత్‌లో భంగపాటు తప్పదు.

### ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకున్నారు

నాడు 35మంది పింఛన్‌దారులను మండుటెండల్లో తిప్పి జగన్ ప్రాణాలు తీశాడు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలో రూ.7వేలు తెచ్చి ఇంటికి ఇచ్చాం. దివ్యాంగులకు 100 శాతం వైకల్యం ఉన్న వారికి రూ.15 వేలు ఇవ్వడం దేశ చరిత్రలోనే రికార్డ్. పింఛన్ల పంపిణీపై నాడు జగన్‌రెడ్డి ప్రభుత్వం శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా ఎలా నడుచుకుందో చూశాం. నేడు రికార్డు స్థాయిలో ఒక్కరోజులోనే రూ. 2,737 కోట్లలో రూ.2,400 కోట్లు ప్రజల చేతుల్లోకి ఇప్పటికే వెళ్లింది. సమర్థుడైన చంద్రబాబు నాయకత్వంలో పరిపాలన ఏ విధంగా పరుగులు పెడుతుందనే దానికి ఇది నిదర్శనం. పనిచేసే ప్రభుత్వానికి, కబుర్లు చెప్పే ప్రభుత్వానికి తేడా ఏమిటనేది ప్రజలు అర్థం చేసుకున్నారు.

### పెద్దిరెడ్డి, వైసీపీ బాధితుల నుంచి అర్జీలు

పుంగనూరు పెద్దిరెడ్డి బాధితులతో పాటు గ్రీవెన్స్‌కు వస్తున్న అర్జీదారులందరూ వైసీపీ బాధితులే. వారి నుంచి అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు, శాఖలకు పంపిస్తున్నాం. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. ఇప్పటికైనా జగన్‌రెడ్డి కుట్రపూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలి. పోలీసులపై దురుసుగా ప్రవర్తించడం జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయానికి నిదర్శనం. ఢిల్లీ వెళ్లి నానా యాగీ చేసి ప్రతిపక్షం ఇస్తేనే సభకు వస్తామని.. లేదంటే రామని చెప్పడం సిగ్గుచేటు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా మారకుండా అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై నోరు మెదపకుండా బెంగుళూరు ప్యాలెస్, పులివెందుల ప్యాలెస్‌లలో పబ్బం గడుపుతున్నారు.

### బ్లూ మీడియా ముందు సొల్లు కబుర్లు

ఉన్న వ్యవస్థలను సమర్థవంతంగా ఉపయోగించుకుని నేడు నభూతోన భవిష్యత్ అనేలా పింఛన్లు పంపిణీ చేశాం. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ రెడ్డిని కలవడానికి ఐదేళ్లలో మంత్రులు, ఆనాటి ఎమ్మెల్యేలకే దిక్కులేదు. అందుకే వైనాట్ 175 అంటూ 11 సీట్లకు పరిమితం అయ్యాడు. ప్రశ్నించే మీడియాకు తాడేపల్లి ప్యాలెస్‌లోకి అనుమతి లేదు. బ్లూ మీడియాకే అనుమతి ఇచ్చారు. ఆ మీడియా ముందే సొల్లు కబుర్లు చెప్పాడు. నేడు ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలు నేరుగా పార్టీ కార్యాలయంలోకి వచ్చి తమ వినతులను స్వేచ్ఛగా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో నాయకులు, అధికారులు ప్రజల కోసం పనిచేస్తు న్నారని పేర్కొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమిది



- ఎన్ని ఇబ్బందులున్నా ఒకటో తేదీనే పెన్షన్ల పంపిణీ
- ఐదేళ్లు పెంచుతానని జగన్‌రెడ్డి మోసగించాడు
- పాలకుడికి, నేరస్తుడికి తేడాను గమనించాలి
- భూగర్భ, గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పింఛన్ల విషయంలో మరో ఆలోచనకు తావివ్వకుండా ముందుకు వెళుతున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం 49వ డివిజన్ పరిధిలోని నారాయణపురంలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.చిన్నాపురంలో 100శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న బోదాల సునీతకు రూ.15వేలు, మరో కుటుంబ సభ్యుడికి రూ.6వేలు కలిపి రూ.21వేలు అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తి వైకల్యంతో మంచానికే పరిమి తమైన లబ్ధిదారుడికి రూ.15 వేలు పింఛన్ అందజేశారు. అనంతరం చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు 50ఏళ్లకే పింఛన్ పంపిణీ ప్రారంభించింది తెలుగు దేశం అని గుర్తు చేశారు. అనంతరం వారికి రూ.3వేల పింఛన్ అందజేశారు. సొసైటీలు మూతపడడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొందరు చెప్పగా సమస్యలు పరిష్కరించేలా అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

### ఎన్టీఆర్ హయాంలోనే పెన్షన్ల పంపిణీ ప్రారంభం

తెలుగుదేశం ప్రభుత్వంతోనే పెన్షన్లు ప్రారంభమయ్యాయని, తొలుత అన్న ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్ ప్రారంభించారని గుర్తు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ.75 చేశారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పదేళ్లలో రూ.200 చేస్తే.. చంద్రబాబు ఐదేళ్లలో ఏకంగా రూ.2 వేలకు పెంచారని తెలిపారు. రూ.3 వేలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి విడతల వారీ పెంపు అంటూ దగా చేసి పంగనామం పెట్టాడన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఒకేసారి రూ.4 వేలు పెంచి బకాయి సొమ్ముతో కలిపి రూ.7 వేలు గత నెలలో ఒకేసారి ఇచ్చామని తెలిపారు.

### పాలకుడికి, నేరస్తుడికి తేడా ఇదే

ఎన్నికల సమయంలో పెన్షన్ల పేరుతో రాజకీయం చేసి వృద్ధుల ప్రాణాలు తీశారని, సచివాలయ ఉద్యోగులతో పెన్షన్ల పంపిణీ సాధ్యంకాదని రాద్ధాంతం చేశారన్నారు. కానీ ఇప్పుడు అదే సచివాలయ సిబ్బందితో తొలిరోజునే 90శాతం పైనే పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని, ఇది పాలకుడికి.. నేరస్తుడికి ఉన్న తేడా అని హితవు పలికారు. ప్రజల కోసం ఆలోచించే వారికి, రాజకీయాలు చేయాలనుకునే వారికి తేడా ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారా యణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, సర్పంచ్ కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల పేరుతో చేసిన అక్రమాలు బయటపెడతాం

- మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి విచారణ
- మచిలీపట్నంలో ఎన్టీఆర్ పార్కు పేరు మార్చారు
- వేరొకరి పేరు పెట్టి నిధులను దుర్వినియోగం చేశారు
- పేర్ని నాని వెనుకుండి అంతా నడిపించారు
- ప్రజల సొమ్ముతో వ్యక్తిగత లక్ష్యాలు దుర్మార్గం
- అంతగా ప్రేముంటే స్థలం కొని పెట్టుకోవాలి
- గనులు, భూగర్భ, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): పార్కు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో యర్రా నాగేశ్వరరావు పేరుతో పార్కు ఏర్పాటుపై వచ్చిన కథనాలపై గురువారం మీడియాతో మాట్లాడారు. అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ పేరుతో పార్కు ఉండగా బలవంతంగా నాటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తన తండ్రి పేరు పెట్టుకోవడాన్ని ఆక్షేపించారు. నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు ఏమీ లేకపోయినా నాటి ఎమ్మెల్యే పేర్ని నాని, శ్రీలక్ష్మి కలిసి కావాలనే పేరు మార్చేశారని మండిపడ్డారు. పైగా గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ నిధుల నుంచి రూ.2 కోట్లు,మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రూ.18లక్షలు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. తండ్రి విగ్రహం పెట్టాలనే ఆలోచన ఉంటే సొంత ఖర్చుతో పెట్టుకోవాలని గతంలోనేచెప్పామని,కానీ ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. గతంలో మచిలీపట్నం పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వం పలు పార్కులను అభివృద్ధి చేస్తే వాటిని తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం గాలికొదిలిందని ధ్వజమెత్తారు. కలెక్టర్ కార్యాలయం,కలెక్టర్ బంగ్లాకు మధ్యన ఉండే పార్కును పట్టించుకోక పోవడంతో గేటుకూలి ఒక పిల్లాడు చనిపోయే పరిస్థితికి కారణమయ్యారన్నారు. అదే సమయంలో పంచాయతీ రాజ్ పరిధిలో ఉండే పార్కుకు కొనకళ్ల గణపతిరావు పేరు పెట్టాలని భావించి మున్సిపాలిటీలో తీర్మానం కూడా చేస్తే తర్వాతి జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. పార్కు విషయంలో జరిగిన అక్రమాలన్నింటిపై విచారణ జరిపిస్తామని చెప్పారు. ఎంత ఖర్చు చేశారో, ఎంత తిన్నారో మొత్తం బయటకు లాగుతామని వివరించారు. మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అక్రమాల గుట్టు బయటపెడతామని హెచ్చరించారు.

# జగన్‌రెడ్డి ఆర్థిక విధ్వంసంతోనే ఆర్డినెన్స్

- తేలిన అప్పు రూ.10 లక్షలే.. తేలాల్సింది ఇంకా ఉంది
- వాస్తవాలు చెప్పకుండా ప్రజలను తప్పుదోవ పట్టించారు
- ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై వైసీపీ నేతలకు అవగాహన లేదు
- వారు ఖాళీ చేసిన ప్రజల జేబులను నింపేలా కూటమి పాలన
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

అమరావతి(చైతన్యరథం): రాజ్యాంగం ప్రకారం శాసనసభ నియమాలకు లోబడి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చట్టవిరుద్ధమంటూ వైసీపీ నేతలు అవ గాహనా రాహిత్యంతో విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకత్వం వల్లనే ఆర్డినెన్స్ తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు.

### ఒక్కో కుటుంబంపై రూ.7 లక్షల భారం

2019 నుంచి 2024 మధ్య వైసీపీ ప్రభుత్వం పన్నులు, చార్జీల రూపంలో ఒక్కో కుటుంబంపై రూ.7 లక్షల మేర భారం విధించి ప్రజల రక్తాన్ని పీల్చారు. జగన్ ముఠా లక్షల కోట్లు స్వంత ఆదాయం పెంచుకున్నారు. రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలను కబ్జా చేశారు. ఇసుక, ఖనిజ సంపద లూటీ ద్వారా రూ.19 వేల కోట్లు స్వాహా చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై ఎటు వంటి భారాలు లేకుండా అమ లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విషం చిమ్మేందుకు కుట్రలు చేస్తున్నారు. 2014-19 మధ్య జీఎస్‌డీపీ 13.5 శాతం కాగా 2019-24 మధ్య అది 10.5 శాతానికి పడిపోయింది. 2014-19తో పోలిస్తే మూలధన వ్యయం జగన్ పాలనలో 60 శాతం తగ్గించారు. చంద్రబాబు పాలనలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తెలంగాణతో పోలిస్తే ఏపీకి 3.66 శాతం అధికంగా వచ్చేది. జగన్ పాలనలో ఏపీ కంటే తెలంగాణాకు 31.65 శాతం పెరగడం జరిగింది. ఇలా అన్ని విధాలా ఆంధ్రప్రదేశ్ జగన్ పాలనలో వెనక్కు పోయింది.

### వాస్తవాలు చెప్పకుండా తప్పుదోవ పట్టించలేదా?

నాడు శాసనసభకు కూడా వాస్తవాలు చెప్పకుండా వైసీపీ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిన విషయం వాస్తవం కాదా? బడ్జెట్‌లో లేని అప్పులు,



పెండింగ్ బిల్లులు, కార్పొరేషన్ ద్వారా అప్పులు వంటి విషయాలను ప్రజలకు తెలియకుండా చేసింది వైసీపీ నేతలు కాదా? ఆర్థిక అరాచకత్వంతో వ్యవస్థలు విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అన్నివిధాలా వెనక్కు నెట్టారు. ఈ సమయంలో దూరదృష్టితో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేయడం అభివృద్ధిని అడ్డుకోవడమే.

### తేలిన అప్పు రూ.10 లక్షల కోట్లు

ఇప్పటికి తేలిన లెక్కల ప్రకారం రూ.10 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. ఇంకా తేలాల్సిన అప్పులు కూడా ఉన్నాయి. ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేసి కూడా ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2018-19లో రూ.35,465 కోట్లు ద్రవ్యలోటు ఉండగా, 2022-23 నాటికి రూ.52,508 కోట్లకు చేర్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, భూములే కాకుండా రాష్ట్ర సచివాలయాలు సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి చరిత్ర వైసీపీ నేతలది. అడ్డగోలుగా అప్పులు తీసుకువచ్చి ఐదేళ్లలో ఒక్క రోజైనా ఒకటో తేదీ ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు అందజేసిన పాపాన పోలేదు.

రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే పారిశ్రామిక రంగానికి ఎటువంటి చేయూత నివ్వకపోవడంతో దేశంలోనే అత్యధికంగా 24 శాతం నిరుద్యోగిత రాష్ట్రంలో నమోదు కావడానికి జగన్‌రెడ్డి అండ్ కో కారణం కాదా? ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలను సైతం ఉల్లంఘించి యథేచ్ఛగా అప్పులు తెచ్చారు.

### సొంతింటి కలను నిజం చేయబోతున్నాం

జగన్ పాలనలో నాలుగు సార్లు భూముల రిజిస్ట్రేషన్ విలువను పెంచారు. ఉచిత ఇసుకను రద్దు చేసి పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను దూరం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజల సొంత ఇంటి కలను తీర్చేందుకు రూ.4 లక్షలతో గృహ నిర్మాణానికి సాయం చేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం 16,347 డీఎస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు అండగా నిలిచాం. పింఛన్‌ను రూ.4 వేలకు పెంచడంతో పాటు అన్న క్యాంటీన్లను, రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

---

5, 6 తేదీల్లో కలెక్టర్లతో

## సీఎం చంద్రబాబు సమావేశం

- ఏర్పాట్లపై రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్ష
- రవాణా, వసతి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): రెండు రోజులపాటు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో ఈ నెల 5,6 తేదీల్లో కలెక్టర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా తెలిపారు. సచివాలయంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సంబంధితశాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి రోజు కలెక్టర్లు, రెండో రోజు కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. 5న ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు కలెక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కలెక్టర్ల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ల సమావేశానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ఆయాశాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్లు,ఎస్పీలకు రవాణా, వసతి వంటి ఏర్పాట్లుచూడాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనను ఆదేశించారు. అలాగే కలెక్టర్ల సమావేశం నిర్వహణకు అవసర మైన వివిధ సహాయ సిబ్బందిని సమకూ ర్చేందుకు చర్యలుతీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు.

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, సచివాలయ ఎస్పీఎఫ్ అధికారులు భద్రతా ఏర్పాట్లు చూడాలని సూచించారు. కలెక్టర్ల సమావేశానికి సంబంధించి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆహ్వానాలు పంపేలా సాధారణ పరిపాలనశాఖ ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఆడియో వీడియో సిస్టమ్, మీడియా కవరేజ్, మినిట్స్ రికార్డు వంటి అంశాలకు సంబంధించి ఐటీ అండ్ సీ, ప్రణాళిక, ఐ అండ్ పీఆర్, సీఆర్‌డీఏ విభాగాల అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, అదనపు సీసీఎల్ ఏ ఎస్.ప్రభాకర్‌రెడ్డి,గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, ప్రణాళికాశాఖ డైరెక్టర్ ఆర్.రాంబాబు, ప్రొటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, సీఆర్‌డీఏ అదనపు కార్యదర్శి శివరామ కృష్ణ, జీఏడీ డిప్యూటీ సెక్రటరీ రామ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు

- ప్రజల ఆకాంక్షలన్నీ తీరుస్తాం
- ప్రాధాన్యతానుసారం సమస్యల పరిష్కారం
- మంత్రి నాదెండ్ల స్పష్టీకరణ
- తెనాలి నియోజకవర్గంలో పింఛన్ల మంత్రి
- రోజంతా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పర్యటన



తెనాలి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ అన్నారు.తెనాలి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం పండుగలా సాగింది. ప్రతి ఇంటికీ వెళ్లి పింఛన్లు అందించే కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు చక్రాయపాలెంలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆయన రోజంతా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ పింఛన్ల పంపిణీ చేపట్టారు. పింఛన్ల పంపిణీ తీరును పర్యవేక్షించారు.

అలాగే గ్రామాల్లోని సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలతో ముచ్చటిస్తూ... యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ మనోహర్ పర్యటన సాగింది. గతంలో పెండింగ్ ఉండిపోయిన సమస్యలను తీర్చడంపై దృష్టిపెట్టామని, ప్రాధాన్యతానుసారం సమస్యలను పరిష్కరించుకుందామని చెప్పారు. పింఛన్లను అందుకున్న వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటూ, వారికి జాగ్రత్తలు చెప్పారు. ప్రజలు తెలిపిన ఇతర సమస్యలను విన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని హామీ ఇచ్చారు. దారి మధ్యలో ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ... గ్రామస్తులకు అభివాదం చేస్తూ మనోహర్ ఉత్సాహంగా ముందుకు కదిలారు.

### ప్రజల ఆకాంక్షలన్నీ తీరుస్తాం

ఉదయం చక్రాయపాలెంతో మొదలైన పింఛన్ల పంపిణీ తర్వాత జెముడుపాడు, దావులూరు, దంతులూరు, తూములూరు, కొల్లిపర, కొలకలూరు, గుడివాడ, కోపల్లి, అంగలకుదురు గ్రామాల్లో సాయంత్రం వరకు సాగింది. అన్ని కార్యక్రమాల్లో మనోహర్ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ల సొమ్మును అంద జేశారు. గ్రామాల్లోని నాయకులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన అధికారాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా నిర్వర్తిస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షలన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి తెలుసునన్నారు. వారిరువురి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నీ నెరవేర్చేలా కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు పనిచేస్తారు. అందరికీ మేలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.గ్రామాల్లోని సమస్యల పట్ల అవగాహన ఉంది. వాటిని ప్రాధాన్యతల పరంగా పరిష్కరించుకుందాం. దీనికి ప్రజల సహకారం కూడా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

---



## ఘనంగా టీడీపీ నేత వర్ల జన్మదిన వేడుకలు

అమరావతి(చైతన్యరథం): ప్రజా నాయకుడు, బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలబడే నేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య జన్మదిన వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ విగ్రహం ముందు భారీ కేక్‌ను కట్ చేసి పంచారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు ఆర్థిక సాయార్థం చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరు అఖిల్, మంద మురళి, చిలక బసవయ్య, రామారావు, బేతపూడి సుధాకర్, ప్రకాష్, కట్టిపోగు వెంకయ్య, మల్లవరపు వెంకట్, అలూరు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పేదవారికి నిబద్ధతతో సంక్షేమం అందించేది కూటమి ప్రభుత్వమే !

- సాక్షి పత్రిక వ్రాసే తప్పుడు రాతలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- ఢిల్లీలో ధర్నాల పేరుతో డ్రామాలు చేసిన జగన్
- నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): పేద ప్రజలకు నిబద్ధతతో సంక్షేమం అందించేది కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. గురువారం ఉదయం పట్టణంలోని 19,12,11 వార్డులలో,పేట మండలంలోని వేలూరు, కుక్కపల్లివారి పాలెం, యడ్లపాడు మండలంలోని సందెపూడి, జాలాది మరియు నాదెండ్ల మండలంలోని చందవరం, సాతులూరు గ్రామాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి పుల్లారావు మరియు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్ లు పాల్గొనడం జరిగింది. పట్టణంలోని 3 వార్డులలో, మండలాల పరిధిలోని 6 గ్రామాలలో 50 మంది లబ్ధిదారులకు వారి గృహాల వద్దకు వెళ్లి పెన్షన్లు ను స్వయంగా ప్రత్తిపాటి పుల్లారావు మరియు రాజా రమేష్‌లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయంలో పెంచిన 1000 రూపాయలు మొత్తాన్ని 5 సంవత్సరాలు విడతల వారీగా అందిస్తే, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తొలి నెలలోనే 1000 రూపాయలు పెంచి ఇవ్వడమే కాకుండా, గడచిన 3 నెలలకు కూడా కలిపి 7000 రూపాయలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పెన్షన్ 4000 రూపాయల మొత్తంలో 3000 మొత్తాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయంలోనే పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఈ నెల కూడా 2800 కోట్ల రూపాయలు మొత్తాన్ని కేవలం ఒక్క రోజులో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారని, 96 శాతం లబ్ధిదారులకు ఈ ఒక్క రోజులోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత మాత్రమూ అనుకూలంగా లేకపోయినప్పటికీ, చిత్తశుద్ధితో సంక్షేమాన్ని అమలు పరుస్తున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సాక్షి పత్రిక, సాక్షి టీవీ ద్వారా నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తూ, వినుకొండ పట్టణంలో ఇద్దరు రౌడీ షీటర్ల మధ్య పాత గొడవల కారణంగా జరిగిన హత్యను రాజకీయ హత్యగా చిత్రీకరించాలని చూస్తున్నారని జగన్ వైఖరిని దుయ్యబట్టారు. ఢిల్లీలో ధర్నాల పేరుతో డ్రామాలు మొదలు పెట్టి రాష్ట్ర ఇమేజ్‌ను డామేజ్ చేయాలని చూస్తున్నారని, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆర్థికంగా రాష్ట్రాన్ని మరింత అధోగతి పాలు చేయాలని జగన్ కుట్ర పన్నారని తెలిపారు. సమర్థుడైన పాలకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఢిల్లీ నుండి రాష్ట్రానికి ఏం సాధించగలరో, ప్రజలకు మొన్నటి బడ్జెట్ ద్వారా బాబు చూపించారని తెలిపారు. రాజధానికి 15000 కోట్లు సాధించిన విషయం, పోలవరం నిర్మాణం ఖర్చు మొత్తం తామే భరిస్తామని చెప్పిన విషయం, రాష్ట్ర రైల్వేకు 9000 కోట్లు కేటాయించిన విషయం, విభజన హామీలు మొత్తం అమలుపరచడానికి నిధులు కేటాయిస్తున్న విషయం సాక్షి పత్రికకు, వైసీపీ నేతలకు కనిపించకపోవడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యంగా ప్రత్తిపాటి పుల్లారావు అభివర్ణించారు. మీరు నాశనం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టి, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకు ఆ దేవుని ఆశీస్సులు కూడా తోడై రాష్ట్రంలో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని, రాష్ట్రంలో ఉన్న అన్ని జలాశయాలు నిండుతున్నాయని తెలిపారు. సాక్షి పత్రిక తప్పుడు రాతలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు.

## నరసరావుపేటలో పెన్షన్ల పండుగ

- గడప గడపకూ వెళ్లి పెన్షన్ల పంపిణీ
- పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యమన్న

ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట (చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులు నిండిన రోజునే ఎమ్మెల్యేగా విజయవంతమైనట్లు భావిస్తానని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలో గ్రామ గ్రామాన,ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.నరసరావుపేట పట్టణంలోని 11వ వార్డు,32,33,34 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారు.రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి గ్రామం,నరసరావుపేట మండలం ములకలూరు గ్రామం, ఇస్సాపాలెం గ్రామంలో లబ్దిదారులకు పెన్షన్ అందించారు.జగన్ రెడ్డి పెన్షన్ల పంపిణీ పేరుతో లబ్దిదారుల జీవితాలతో చెలగాటం ఆడితే.. రాజకీయం చేస్తే.. చంద్రబాబు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఒకటో తేదీనే దాదాపు 90శాతం పెన్షన్ల పంపిణీ చంద్రబాబు దార్శనికతకు, విజన్‌కు నిదర్శనం అన్నారు. ఉదయం 6 గంటకే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తొలి నెల నుండే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించడం పేదల పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.గత ప్రభుత్వం పెన్షన్లతో రాజకీయం చేస్తే.. చంద్రబాబు రాజీ లేకుండా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారన్నారు.సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉండాలని ఆకాంక్షించారని,ఆ దిశగా వేసే అడుగుల్లో భాగంగానే ఒకటో తేదీనే పెన్షన్ మొత్తాన్ని ఇంటి వద్ద,సచివాలయ సిబ్బందితో అందిస్తున్నామని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సచివాలయం సిబ్బంది,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మంగళగిరిలో నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉ. 6. గంటల నుంచే ఇంటింటికి వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,టీడీపీ నాయకులు, అధికారులు.

## హనుమాన్ నగర్‌లో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ

- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేత



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి వార్డులో గురువారం ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ నగర్‌లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఉదయం 6 గంటలకు ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి పెన్షన్ లబ్ధిదారులకు అందజేశారు. తెల్లవారుజాము 6 గంటలకు పెంచిన పింఛను రూ.4000 సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా అందుకున్న అవ్వాతాతలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ చేసే అంశాన్ని ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ చేపట్టిందన్నారు. ఉదయం 6 గంటల నుండి మొదలుపెట్టిన రెండు గంటల్లోనే పెన్షన్ పంపిణీ జరిగిందని, సాయంత్రానికి 99 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది అన్న ఎన్టీ రామారావు అయితే, ఆ పథకాన్ని పెంచి లబ్ధిదారులను ఆదుకుంది మాత్రం చంద్రబాబేనని తెలిపారు. 200 రూపాయల పెన్షన్ ఒక్కసారిగా 2000కు నాడు టీడీపీ ప్రభుత్వం పెంచిందని, విడతలవారీగా వెయ్యి రూపాయలు పెంచితే, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అనంతరం సంజయ్ గాంధీ నగర్ లో పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, జిల్లా టీడీపీ, జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేడమ్ రమేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అయిస్ ఖాన్, సౌదాగర్ జానీ భాష, టీడీపీ కౌన్సిలరు వాసిరెడ్డి లింగమూర్తి, పివి సురేష్ బాబు, పత్తి పూర్ణచంద్రరావు, పళ్ళ మీసాల దాసయ్య, దబ్బాలు సుభాని, చికెన్ బాబు, దూళ్ల నాగార్జున, రమణయ్య, తోమాటి కాశి, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- వెంకటాపురం గ్రామంలో ఉదయం 6 గంటలకే పంపిణీ ప్రారంభం
- పొలాల్లో పని చేస్తున్న వారు, ఉపాధి హామీ కూలీలను కలిసిన పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): తాము ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం 6గంటలకు ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. వెంకటాపురం గ్రామంలో కూడా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే వారితో పలు అంశాల గురించి మాట్లాడారు. పింఛన్ల పంపిణీతో పాటు కూటమి ప్రభుత్వ పనితీరుపై కూలీలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే తల్లికి వందనం, మహాశక్తి పథకం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తాము ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ తల్లికి వందనం పథకం కింద 15వేలు అందిస్తామన్నారు. మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ల నుంచి 60ఏళ్ల లోపు ఉన్నవారికి 15వందల ఆర్థిక సాయం ఉంటుందన్నారు. ఇక ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం త్వరలోనే ఉంటుందన్నారు. రాప్తాడు నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉన్నందున.. మహిళలు రెండు జిల్లాల పరిధిలో ఎక్కడైనా తిరిగే విధంగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏదైతే చేస్తారో అదే చంద్రబాబు చెబుతారని.. ఇప్పుడు 1వ తేది ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందించడమే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. గత ప్రభుత్వంలో లాగా పింఛన్ల కోసం ఎదురు చూడాల్సిన పని లేదన్నారు. పింఛన్లు పంపిణీ చేస్తున్నప్పుడు వారి కళ్లలో ఆనందం అంతా ఇంతా కాదని.. ఇంతటి స్పందన గురించి చంద్రబాబుకు తెలియజేస్తానని సునీత అన్నారు.

# ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత జగన్‌దే!

- ఆసుపత్రులకు బిల్లులు చెల్లించుకుండా అస్మదీయ కాంట్రాక్టర్లకు సమర్పించుకున్నది నిజం కాదా?
- విడదల రజిని వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని హితవు పలికిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రులకు రూ.1500 కోట్లు బకాయిలు చెల్లించుకుండా తన అస్మదీయ కాంట్రాక్టర్లకు సమర్పించుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ పాపాల ఫలితమే ఆరోగ్యశ్రీకి శాపంగా మారిందన్న విషయాన్ని వైసీపీ నాయకురాలు విడదల రజిని తెలుసుకుంటే మంచిదన్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో విడదల రజిని చేస్తున్న ఆరోపణలను గళ్ళా మాధవి కొట్టిపారేశారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు సింహాద్రి కనకాచారితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు చికిత్సలు నిలిపివేస్తాయని గతంలో పలుమార్లు ఆందోళనలు చేశాయని గుర్తుచేశారు. సాక్షి పత్రిక రాసిచ్చిన స్క్రిప్ట్ ను చదువుతున్న విడదల రజిని... మంత్రిగా వైద్యశాఖలో సాధించిన ఘనతేమిటో చెప్పాలన్నారు. రజిని మంత్రిగా చేసిన సమయంలో ఆసుపత్రుల్లో సూది మందు కూడా నిధులు మంజూరు కాలేదన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగించిన పరిపాలనను చూసిన ప్రజలు మొన్నటి ఎన్నికల్లో వైసీపీని చావుదెబ్బకొట్టారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, నాటి పాలకుల అంతులేని అవినీతి ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్వేతపత్రాలు విడుదల చేశారని తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తికాకుండానే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని... రాష్ట్రపతి పాలన పెట్టాలంటూ ఢిల్లీలో జగన్ ధర్నాలు చేయడం వింతగా ఉందన్నారు. రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్ వాటి ఆధారాలను బయటపెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తుందన్నారు. వాలంటీర్లు లేకపోతే అసలు పెన్షన్ పంపిణీ సాధ్యం కాదంటూ నీలిమీడియా దుష్ప్రచారం చేస్తుందని, వాస్తవానికి నూటికి 90 శాతం పెన్షన్ల పంపిణీ మొదటి రోజే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో వైసీపీ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు.

**అధికారులు వారి తీరు మార్చుకోకపోతే సహించేది లేదు**

కొంతమంది అధికారులు ఇప్పటికి తమ తీరు మార్చుకోవడం లేదని, ఇంకా వైసీపీ నాయకుల సేవల తరిస్తున్నారని ఇకనైనా మారకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. కార్పొరేషన్ అధికారులు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని, వైసీపీపై తమకున్న స్వామిభక్తిని చాటుకుంటున్నారని అన్నారు. నగరాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రోడ్లకు ప్యాచ్ వర్కులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యేగా తాను మొదటి నెల జీతం అందుకున్నానని తనకు వచ్చిన రూ.1.75 లక్షల నుంచి రూ.20 వేలు తిరుమల తిరుపతి దేవస్థానంకు అందిస్తానని, రూ.25 వేలు అన్న క్యాంటీన్ల నిర్వహణకు కేటాయిస్తానని మాధవి తెలిపారు. రాబోయే చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని పేదల కొరకు దుప్పట్లు కొనుగోలు చేసి అందించబోతున్నామని తెలిపారు. మరో రూ.50 వేలు ఎన్డీయే కూటమిలో పేద కార్యకర్తలకు రూ.10 వేల చొప్పున సాయం అందించబోతున్నానని మాధవి వెల్లడించారు.

## వాలంటీర్లు లేకున్నా సజావుగా పెన్షన్ల పంపిణీ

- నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నేతలు



నెల్లూరు సిటీ (చైతన్యరథం): రాష్ట్రంలో వాలంటీర్లు లేకపోతే పెన్షన్ల పంపిణీ ఆగిపోతుందని వైసీపీ నేతలు ప్రచారం చేశారని, వాలంటీర్లు లేకపోయినా సచివాలయ ఉద్యోగులు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. గురువారం నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ రాజేంద్రనగర్ కు చెందిన లబ్ధిదారులకు ఉదయం 6 గంటలకే పెన్షన్లు పంపిణీ చేశారు. మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు పింఛన్ల కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేత ధర్మవరం గణేష్ కుమార్ తో కలిసి సుబ్బారావు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లనే ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ప్రభుత్వ పథకాలను అందించారని, వాలంటీర్ల ద్వారా పెన్షన్లను పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసినందుకు కొన్ని చోట్ల రూ.100 నుంచి ఎంతో కొంత వాళ్లు వసూలు చేశారని, తమ ప్రభుత్వం ఎక్కడా అలాంటివి జరగకుండా చూస్తామన్నారు. నాడు పెన్షన్ల పంపిణీ విషయంలో వైసీపీ ప్రభుత్వం శవరాజకీయం చేసిందని, కాబట్టే ఆ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్థంగా మారిన పరిపాలనను చంద్రబాబు గాడిలో పెడుతున్నారని రాష్ట్రానికి తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కలవకుండా భాస్కర్, మణికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆదరాభిమానాలు చూరగొన్న ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకే సారి పెంచి అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం నిరుపేదల ఆదరాభిమానాలు చూరగొంటోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు వనమాడి కొండబాబు 10 వ డివిజన్ దుమ్ములపేట నందు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు అత్యధిక మేలు కలిగించేలా పెన్షన్ సొమ్మును మొదటి నెలలోనే పెంచి అందిస్తూ పేదల కళ్ళల్లో ఆనందం నింపిన ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని, లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును వారి ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, నిరుపేదల ఆదరా భిమానాలను చూరగొన్న ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, తుమ్మల సునీతా రమేష్, సంగిశెట్టి అశోక్, తిరిది ఎల్లయమ్మ, మూగు చిన్ని, మోసా పేతురు, చొడిపిల్లి ప్రేమానందం, కొండ్రు తాతారావు, ఆనంద్, చీకట్ల బుజ్జి, ఏరిపిల్లి సత్తిబాబు, గంపల లక్ష్మణరావు, మేరుగు రాజన్న, రాజేశ్వరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే..!

- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు (చైతన్యరథం): వ్యవస్థలన్నిటిని నిర్వీరం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని.. వ్యవస్థలను గాడిలో పెట్టగలిగిన సమర్థవంతమైన నాయకుడు పరిపాలన దక్షకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొనియాడారు. వింజమూరులో గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమం స్థానిక పోస్ట్ ఆఫీస్ వీధి నందు సచివాలయ సిబ్బంది తెలుగుదేశం నేతలతో కలిసి పింఛన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైనాయని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని తెలిపారు. ఆ లోటును పూడ్చుకునేందుకు రెట్టింపు స్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి మరింత అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. సుజల స్రవంతి పథకానికి సుమారు 5 కోట్ల రూపాయల ఖర్చు చేస్తే 15000 కుటుంబాలకు త్రాగునీటి వసతి కలుగుతుందని ఆ కార్యక్రమాన్ని చేపట్టకపోవడంతో అది వ్యర్థంగా ఉండి పోవడంతో ప్రస్తుతం 12 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటవ తేదీన ఒక రోజులోనే 97 శాతం పూర్తి చేయగలిగామని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు కి సాధ్యమైందని తెలిపారు. వింజమూరు మండలంలో 96% నమోదయిందని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించానని ఆ సమీక్ష ద్వారా నిధుల వ్యర్థం అయిందని తెలిసిపోయింది అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి ప్రాధాన్యత మంచినీటి సౌకర్యం కల్పిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచి ఎస్ సుజనా, జి సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి ఎమ్మెస్ నాయుడు, కాకర్ల వెంకట్ ఎస్ మాధవ, దాట్ల కృష్ణారెడ్డి, జూపల్లి రాజారావు, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు ,పెరుమాళ్ళు గురజాల వెంకట రమణ య్య, ఎన్ రాయుడు, ఎంపీడీవో ఎం రాజేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు బి. శ్రీనివాసులు రెడ్డి సచివాలయం సిబ్బంది ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించడంలో మందకృష్ణ సఫలీకృతం

- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ



అమరావతి (చైతన్యరథం): ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు ఆరుగురు ధర్మాసనం ఇచ్చిన తీర్పును బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ స్వాగతించారు. గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాది గలు గత 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ప్రజా పోరాటాలు, ఉద్యమాలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేప ట్టారని, దానికోసం ఆయన ఎన్నో కష్టనష్టాలు భరించారని అన్నారు. ఎంతోమంది ఉద్యమకారులు ఉద్యమాల్లో చనిపోయారని, వీరందరి త్యాగాల ఫలితమే నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజల పక్షాన న్యాయం చేయటంలో న్యాయస్థానాలు, న్యాయవ్యవస్థకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే దళిత జాతులలో చైతన్యం తీసుకొచ్చి పేరు పక్కన కులం పేరు పెట్టుకునే ఆత్మస్థైర్యాన్ని తెచ్చిన ఘనత మంద కృష్ణకే దక్కుతుందని, ఆయన అలుపెరగని పోరాటం శ్లాఘనీయమనికీర్తించారు. నాడు బ్రాహ్మణులను కించపరుస్తూ సినీ నటుడు మోహన్‌బాబు సినిమా నిర్మించారని, దాన్ని అడ్డుకునేందుకు బ్రాహ్మణులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి నాడు మందకృష్ణ మాదిగ సంఘీభావం తెలిపారని శ్రీధర్ గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి దేశంలోనే తొలిసారిగా నైతిక మద్దతు ఇచ్చి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసి వర్గీకరణ ఫలాలను నారా చంద్రబాబు నాయుడు అప్పట్లోనే అందజేశారని, ఈ తీర్మానాన్ని అప్పట్లో కేంద్రానికి పంపిస్తే నిర్ణయం తీసుకోకుండా గత ప్రభుత్వాలు తాత్సారం చేశాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో కూడా చంద్రబాబు నాయుడు వర్గీకరణకు తమ పార్టీ అనుకూల మేనని, వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రచారంలో తెలియజేసారని, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొనసాగుతున్న వేళ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.

